జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :321 పేజీలు 8 వెల : 5 గురువారం 24 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-
బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# పెట్టుబడులే లక్ష్యంగా కూటమి కృషి


**మనమిత్ర ద్వారా మెరుగైన సేవలు**

**పారిశ్రామికవేత్తల సదస్సులో లోకేశ్**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మన మిత్ర ద్వారా మెరుగైన సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఏపీ విద్య, ఐటీ-శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. గతంలో ఎయిర్‌పోర్ట్ ఎలా ఒక ప్రాంతం రూపురేఖలు మార్చిందో చూశామని తెలిపారు. తెలంగాణ జీడీపీలో ఎయిర్‌పోర్ట్ వల్ల ఆదాయం 17శాతం నుంచి 18శాతానికి పెరిగిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో బుధవారం విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్- యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై మంత్రి నారా లోకేష్ ఈ సదస్సులో ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ యూజ్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ అని వెల్లడించారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన ఉందని.. అయితే పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలు తెచ్చిందని అన్నారు. అలా ఏఐ కూడా చాలా ఉద్యోగాలు తెస్తోందని.. ఏఐ మనకు వే ఆఫ్ లైఫ్ అని చెప్పారు. దీన్ని బేసిక్ డ్రాఫ్టింగ్‌కు వాడతానని చెప్పుకొచ్చారు లోకేశ్.
ఈ సమావేశం సారాంశాన్ని సమ్మరైజ్ చేయడానికి ఏఐని ఉపయోగిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## విశాఖకు నాలుగు ప్రతిష్ఠాత్మక సంస్థలు..

# ఎస్ఐపీబీ ఆమోదం



అమరావతి: ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 4 కంపెనీల ఏర్పాటుకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా 50వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ భేటీ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్తు పెట్టుబడులు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతిష్ఠాత్మక సంస్థల రాకతో విశాఖ ఇమేజ్ పెరుగుతుందని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో రూ.16,466 కోట్లతో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ సంస్థ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖపట్నంలో మొదటిదశలో ఆ సంస్థ రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండో దశలో 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. విశాఖపట్నంలోని మధురవాడలో సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండాడ (విశాఖ)లో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు లభించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## పల్నాడు జిల్లాలో దారుణం

తండ్రీకొడుకుల దారుణ హత్య

నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డి అరెస్ట్




2లో..

## విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది

నా వ్యాఖ్యలను కొందరు విమర్శిస్తున్నారు

వారంతా కూపస్థ మండూకాలు మాత్రమే

విశాఖలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్



2లో..

## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ



మూడోరోజూ ఉభయసభలు వాయిదా

2లో..

## భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

వివరణ ఇవ్వడంలో

ప్రధాని మోడీ విఫలం

మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ



2లో..



2లో..

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు


కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు

కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం

## విచారణ పేరుతో వేధిస్తున్నారు

తెలంగాణ సిట్‌పై సుప్రీంలో ప్రభాకర్ రావు పిటిషన్




2లో..



2లో..

## నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే

413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బిఆర్ఎస్

సర్వేపై అధికారులతో మంత్రిపొంగులేటి సమీక్ష

ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు-చేయాలని అధికారులను ఆదేశించారు.

## బీసీ రిజర్వేషన్లపై భాజపాది

# ద్వంద్వ వైఖరి



**బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం**

**మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు**

**వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు**

**పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా**

**ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**

జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు.

న్యూఢిల్లీ:తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ-ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్లో చేరారు. తెలంగాణ భవన్లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను

జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలువండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించడు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి.



అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు-వేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్దే అవుతుంది. సమైక్య పాలనలో తెర్లు అయిన తెలంగాణను బాగు చేయాలన్న లక్ష్యంతో పదేండ్లు అధికారంలో ఉండి దీక్షగా పనిచేశాం. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పాటు-పడ్డాం. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం. రేపు అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయం. అటు- ప్రభుత్వాన్ని, ఇటు- పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టు-కుని చూసుకుంటాం' అన్నారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు-చేసి సరిగా చెప్పుకోలేపోయాం. వికారాబాద్కు మెడికల్, నర్సింగ్ కాలేజీ వస్తుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారు. పెన్షన్లు 2000 అవుతాయని, రైతుబంధు ఠంచన్గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసిఆర్ కిట్ ఇస్తామని ఎవరూ ఊహించలేదు. కానీ అవన్నీ చేసి చూపించాం. అయితే వాటిని సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయాం. ఆడబిడ్డలకు 300 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు- కాంగ్రెస్ సంబురాలు చేసుకుంటుంది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు 3000 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇచ్చారు. కానీ ఏనాడూ దాన్నొక గొప్ప పనిలాగా చెప్పుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ-న్గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ-ఆర్ విమర్శించారు.ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు. 11 సార్లు రైతుబంధు వేసి ఏనాడు కేసీఆర్ రాజకీయం చేయలేదు. అన్నదాతలకు న్యాయం చేశామనే అనుకున్నారు. నాట్లు- వేసేటప్పుడు ఇవ్వకుండా ఓట్లు-వేసే -టైముకు రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన 20 నెలలో ఒకసారి మాత్రమే రైతుబంధువేసి దానికి సంబరాలు చేసుకోవాలని చెప్తున్నాడు' అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి పత్తా లేకుండా పోయాడు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు- రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఆయనకు పాలన చేతగాక సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్ను

నిందిస్తున్నాడని మండిపడ్డారు.

# విచారణ పేరుతో వేధిస్తున్నారు

హైదరాబాద్,:ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మరోసారి సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో సిట్ అధికారులు వేధిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. విచారణ పేరుతో తరుచూ పోలీస్ స్టేషన్కు పిలుస్తున్నారని వాపోయారు. ఆగస్టు 4వ తేదీన ప్రభాకర్ రావు పిటిషన్ విచారణకు రానున్నట్లు- సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ చేయకుండా ప్రభాకర్ రావుకు కల్పించిన వెసులుబాటును కొట్టేయాలని ఇప్పటికే సిట్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్.. ఈ కేసు నమోదు కాగానే విదేశాలకు పారిపోయాడు. పోలీసులు ఒత్తిడి, అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు రక్షణ కల్పించడంతో తిరిగి హైదరాబాద్ వచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు అవుతున్నారు. ఇప్పటికే సిట్ అధికారులు ప్రభాకర్ రావును పలుమార్లు విచారించారు.

# పల్నాడు జిల్లాలో దారుణం

బాపట్ల: ఉమ్మడి ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం పాత మాగులూరు శివారులో తండ్రీ కొడుకు దారుణ హత్యకు గురయ్యారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కోర్టు వద్ద తండ్రి కొడుకులు వీరాస్వామి రెడ్డి, ప్రశాత్ రెడ్డిని బుధవారం కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి.. కారులో తరలించారు. ఆ తరవాత వారిని శివారులో గొంతుకోసి హత్య చేశారు. ఈ ఘటనలో ప్రధాని నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని విచారిస్తున్నారు. అయితే ఆర్థిక లావాదేవీల్లో విబేధాల కారణంగానే వీరిద్దరిని ప్రత్యర్థులు హత్య చేశారని పోలీసులు వివరించారు. కిడ్నాప్ చేస్తుండగా ఈ విషయాన్ని అక్కడే ఉన్న స్థానికులు చూసి.. ఆ కారును బైక్పై వెంబడించారు. అంతేకాకుండా.. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. ఇక ఈ తండ్రీ కొడుకులను సంతమాగులూరు మండలం పాత మాగులూరు వద్దనున్న రియల్ ఎస్టేట్ వెంచర్లోకి తీసుకు వెళ్లి.. వారి గొంతు కోసం హత్య చేశారు. ఇంతలో బైక్పై వచ్చిన స్థానికులతోపాటు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ క్రమంలో వారంతా కలిసి.. ఈ కేసులో ప్రధాన నిందితుడు అనిల్ కుమార్ రెడ్డిని పట్టుకున్నారు. మరోవైపు గొంతు కోయడంతో ఆ తండ్రీకొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వారి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్ట్మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బాధిత కుటుంబికులు.. ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఇక ఈ ఘటనలో నిందితులు ఉపయోగించిన స్కార్పియో కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య వెనుక ఎవరెవరూ ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు.

## భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్గాంధీ పేర్కొన్నారు. భారత్పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# పార్లమెంట్లో ఆగని విపక్షాల రగడ

న్యూఢిల్లీ: ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ

జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

హైదరాబాద్,: దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని



ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహాశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది




విశాఖపట్నం: తనకు విశాఖతో మంచి అనుబంధం ఉందని అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్కల్యాణ్ అన్నారు. ఇదే విషయాన్ని చెబితే.. 'పవన్కల్యాణ్ ఎక్కడికి వెళ్తే అక్కడే పుట్టాను.. అక్కడే పెరిగాను అంటాడు' అంటూ కొందరు విమర్శిస్తుంటారని, అయితే వాళ్లంతా కూపస్థమండూకాలని, అంతకు మించి ఆలోచించలేరని చురకలంటించారు. తన పేరే పవన్ అన్న ఆయన.. అంతా ఉంటానని అన్నారు. పవన్కల్యాణ్ కీలక పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' విశాఖలో ప్రీ-రిలీజ్ వేడుక జరిగింది. ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది. నటనలో ఓనమాలు ఇక్కడే దిద్దుకున్నా. నా గురువు సత్యానంద్ ఉత్తరాంధ్ర ఆటాపాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు. ఆయన వద్ద నటన కాదు.. ధైర్యంగా ఎలా ఉండాలో నేర్చుకున్నా. ఆయన నాకు జీవిత పాఠాలు నేర్పారు. చిన్నప్పటి నుంచి నాకు కోరికలు ఉండేవి కావు. అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది. సినిమాలు చేయాలని, డబ్బులు సంపాదించాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నప్పుడు ధైర్యంగా చెప్పాలని సత్యానంద్ నేర్పించారు. అన్నయ్య, వదినలు నన్ను నమ్మారు. వాళ్లే నాకు కనిపించే దైవాలు. నటన కన్నా కూడా నాకు సినిమా మేకింగ్పై ఆసక్తి ఏర్పడింది. నేను ఏ సినిమా చేసినా ఒక టెక్నీషియన్గా ఆలోచిస్తా. అందుకే నిజ జీవితంలో ఏం చేయగలనో అదే నా సినిమాల్లో చేస్తానని అన్నారు. మనం ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే దర్శకుడు క్రిష్ కారణం. ఆయనే ఈ కథను తీర్చిదిద్దారు. అంతేకాదు, 20-30శాతం షూటింగ్ కూడా ఆయనే పూర్తి చేశారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నా, జ్యోతికృష్ణ ఈ మూవీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. నేను చేయాల్సిన పని మాత్రమే చేస్తా. ఫలితం దేవుడికి వదిలేస్తా. గతంలో నియంతృత్వ పోకడలు కలిగిన వ్యక్తుల్ని ఎదుర్కొన్నామంటే అది మీరిచ్చిన ప్రోత్సహమే కారణం. ఫిల్మ్ మేకింగ్కు కుల, మతాలు లేవు. మేమంతా మీకు ఆనందం కలిగించడానికి ప్రయత్నం చేస్తాం. అలాంటి నేను ఈ సినిమా మేకింగ్ విషయంలో భయపడుతూ ఉండేవాడిని. ప్రేక్షకులను అలరిస్తుందా? అని అనుకునేవాడిని. కానీ, క్రిష్ టీజర్ విడుదల చేసి వాటిని పటాపంచలు చేశారని అన్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి లేకపోతే, 'హరి హర వీరమల్లు' మూవీ లేదు. మేమెంత బాగా చేసినా, దానిని ముందుకు తీసుకెళ్లే నేపథ్య సంగీతం, పాటలు బాగోలేకపోతే మూవీ ఆకట్టు-కోదు. అకాడమీ అవార్డు విన్నర్ మనతో కలిసి ప్రచారం చేస్తున్నారంటే అది మన అదృష్టం. 'నాటు- నాటు-' యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందంటే, అందుకు చంద్రబోస్ సాహిత్యం, కీరవాణి సంగీతం కారణం. 'ఖుషి' తర్వాత ఈ సినిమా పూర్తిగా చూశా. సినిమా ఎంటర్-టైన్ చేస్తే చాలని చాలా మంది అనుకుంటారు. కానీ, నా సినిమాలు ఎంటర్-టైన్తో పాటు- ఎడ్యుకేట్ చేయాలి. ప్రజా కంటకుడైన ఔరంగజేబు తీసుకెళ్లిపోయిన కోహినూర్ వజ్రాన్ని తీసుకురావడమే ఈ కథ. సనాతన ధర్మం అంటే, ఏ మతానికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలిపేదని అన్నారు. మన చరిత్రలో ఎంతో మంది గొప్పరాజులు ఉన్నా, మొఘలుల గురించి ఎక్కువగా చెప్పారు. బలమైన శరీరంతో పాటు-, మనసు కూడా ఉండాలి. అందుకే మార్షల్ ఆర్ట్సను నమ్ముతాను. ఈ సినిమా ఘన విజయం సాధించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా. పబ్లిసిటీ- లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్లడం అలవా-టైపోయింది. నా మొదటి సినిమా నుంచి ఏదో ఆడియో విడుదల వేడుక తప్పితే, 'రండి నా సినిమా చూడండి' అని ఎప్పుడూ అడగలేదు. నాకు ఇవ్వటమే తెలుసు కానీ, నేను అడగక్కర్లేదు. మీరు అన్నీ ఇస్తారని నాకు తెలుసు' అని పవన్కల్యాణ్ అన్నారు. అందరి హీరోల్లాగే తన మూవీకి టికెట్ రేట్లు- పెంచుకునేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు, ఈ మూవీ విజయం సాధించాలని పోస్ట్ చేసిన మంత్రి నారా లోకేశ్కు పవన్కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు.

బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు.

## ఉపరాష్ట్రపతి ఉపఎన్నికే అయినా పూర్తి పదవి కాలం!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



ఉపరాష్ట్రపతి రాజీనామా చేశారు ఆమోదం పూర్తి అయింది ఎన్నికల సంఘం శరవేగంగా ఎన్నిక ప్రక్రియ చేపడుతుంది. ఆరు నెలల గడువు ఈ పదవికి వర్తించదు. అంటే మరో వారంలోనే ఎన్నిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే చాలా మందికి ఓ డౌట్ ఉంది. జరుగుతోంది ఉపఎన్నికలు కాబట్టి. మిగిలిన పదవి కాలం మాత్రమే ఉంటుందా లేకపోతే, పూర్తి పదవి కాలం ఉంటుందా అన్నదే ఆ డౌట్. ఉపఎన్నిక అయినా ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యేవారు పూర్తి కాలం అంటే ఐదు సంవత్సరాల కాలం పదవిలో ఉంటారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 68 2, ప్రకారం, ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు ఆ ఖాళీని భర్తీ చేయడానికి ఉప ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నిక ద్వారా ఎన్నికైన వ్యక్తి పూర్తి ఐదు సంవత్సరాల పదవీకాలం కోసం ఉపరాష్ట్రపతిగా కొనసాగుతారు. అంటే ఎన్నికైనా సాధారణ ఎన్నికైనా పదవీకాలం ఐదు సంవత్సరాలే ఉంటుంది. ఇది ఉపరాష్ట్రపతి పదవికి సంబంధించిన రాజ్యాంగ నిబంధన. కొత్తగా ఎన్నికైన వ్యక్తి తన పదవీకాలాన్ని ఆ రోజు నుండి ఐదు సంవత్సరాల పాటు నిర్వర్తిస్తారు. ఇది రాష్ట్రపతి ఎన్నికల మాదిరిగా కాకుండా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఖాళీ అయిన సమయానికి సంబంధం లేకుండా పూర్తి పదవీకాలం ఉంటుంది.

జగదీప్ ధన్ ఖడ్‌కు ఇంకా రెండేళ్ల పదవి కాలం ఉంది. కొత్తగా ఎన్నికయ్యే వారికి రెండేళ్లే పదవి కాలం ఉంటుందని అనుకుంటున్నారు. కానీ ఐదు సంవత్సరాలు ఉంటుంది. అందుకే ఈ పదవి ఎవరిని వరిస్తుందా అన్నదానిపై విస్తృతమైన చర్చ ప్రారంభమైంది. ఇది హఠాత్తుగా జరిగిన పరిణామం కాదు.. ప్లాన్ ప్రకారమే చేశారని చెబుతున్నారు కాబట్టి, అనూహ్యమైన పేరే తెరపైకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# జగన్‌ను అరెస్ట్ చేస్తే ఎమ్మెల్యేల రాజీనామాలు.!

**ఆంధ్రప్రదేశ్, ఉదయం న్యూస్**

వైఎస్ఆర్‌సీపీ పక్కా ప్రణాళికతో రాజకీయాలు చేస్తోంది లిక్కర్ స్కామ్‌లో జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయడం ఖాయమని, తేలిపోవడంతో తదుపరి వ్యూహంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ఆందోళనలు చేయడంతో పాటు. రాజీనామాల వ్యూహాన్ని కూడా సిద్ధం చేసుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో పట్టుదలగా ఉన్నారు. రాజీనామా చేసి ప్రజాగ్రహం ఏమిటో ప్రభుత్వానికి తెలిసేలా చేయాలనుకుంటున్నారు. అందుకే ఎమ్మెల్యేలందరికీ రాజీనామాలకు సిద్ధంగా ఉండాలన్న సంకేతాలు పంపినట్లుగా చెబుతున్నారు.

సానుభూతి ఉప్పొంగుతుందని అంచనా

ఐదు సంవత్సరాల పాటు అద్భుతమైన పరిపాలన చేసిన జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేస్తే ప్రజలు ఏ మాత్రం సహించరని ఆయన కోసం రోడ్డెక్కి ఉద్యమిస్తారని వైసీపీ వ్యూహకర్తలు నమ్ముతున్నారు. ఆ అభిమానాన్ని ఓట్ల రూపంలో చూపించుకుంటే.. పూర్తి స్థాయిలో సీన్ మారిపోతుందన్న అంచనాకు వస్తున్నారు. అందుకే జగన్ ను అరెస్టు చేయగానే జగన్ తో సహా అందరూ రాజీనామాలు చేసి ప్రజల వద్దకు వెళ్లే ప్లాన్ ఖరారు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. బెంగళూరులో ఉన్నా. హైదరాబాద్ లో ఉన్నా. జగన్ ఉపఎన్నికల కోసం ప్లాన్లు వేసుకుంటున్నారు.



అరెస్టు చేసిన వెంటనే ప్రణాళికాబద్ధంగా నిరసనలు, జగన్ ను అరెస్టు చేసిన దగ్గర నుంచి ప్రణాళికాబద్ధంగా నిరసనలు భారీగా జరిగేలా ప్లాన్ చేసుకుంటున్నారు. మండల గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలకు సందేశాలు పంపుతున్నారు. అయితే వారు ఎంత మంది యాక్టివ్ అవుతారన్నది చెప్పడం కష్టమే. జగన్ కు కష్టం వస్తుందనుకున్నప్పుడు అందరూ రోడ్ల మీదకు రావాలని, రచ్చ చేయాలని చెబుతున్నారు కానీ తమకు కష్టాలొచ్చినప్పుడు ఎవరూ పట్టించుకోకపోవడం ఆ పార్టీ క్యాడర్ ను స్లో చేసింది. అందుకే వారిని మోటివేట్ చేయడానికి ఇప్పటికే పలు రకాల చర్యలు చేపడుతున్నారు.

**రాజీనామాలకు ఎమ్మెల్యేలు అంగీకరిస్తారా?**

జగన్ మినహా పది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో పెద్దిరెడ్డి మినహా మిగతా అంతా దాదాపు కొత్త వాళ్లే. మళ్లీ ఎన్నికలను ఎదుర్కోవడం అంటే వారికి చిన్న విషయం కాదు. అదే సమయంలో వారికి రాజకీయాలపై కాస్త అవగాహన ఉంది. ప్రజాసమస్యల కోసం కాకుండా జగన్ కోసం రాజీనామా చేస్తే ఘోరమైన పరిస్థితులు వస్తాయని వారు భయపడే అవకాశం ఉంది. జగన్ ఆదేశాలను ఉల్లంఘించి రాజీనామాలు చేసేది లేదని అంటే.. జగన్ పరువు పోతుంది అందుకే వీరితో సజ్జల డీల్ చేస్తున్నట్లుగా చెపుతున్నారు.

## ప్రజలను దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
## పెదరికం నిరుద్యోగం పెరుగుతుంది తప్ప తగ్గలేదు



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కన్నులతో అధిక ధరలతో ప్రజలను దోచుకుంటూ కార్పొరేటు గద్దెలకు పెడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు సిపిఐ జిల్లా 25వ మహాసభలు బద్వేలు పట్టణంలో మార్కెట్ యార్డ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద జరిగిన బహిరంగ సభ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన జరిగిన సభలో కె రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎన్ డి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రజలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలేదని కేవలం కార్పొరేటు వ్యక్తులు వ్యక్తులు మాత్రమే అభివృద్ధి చెందుతున్నాయన్నారు బీజెపి మద్దతు విధానాలను తెలుగుదేశం జనసేన భుదానికి ఎత్తుకొని మోతుందని దక్షిణ భారతదేశంలో మత గొడవలు పెట్టేందుకు పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబడ్డారు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాషాయం సనాతన ధర్మం అంటూ ప్రజల మధ్య మతతత్వ గొడవలు పెట్టేందుకు సిద్ధమయ్యాడు తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం చేసినది సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం లేదన్నారు . విద్యుత్ ఛార్జీలు బొమ్మని స్మార్ట్ లెటర్లు రద్దు చేస్తామని గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన చంద్రబాబు లోకేష్ అధికారం రాగానే ఆదానికి అమ్ముడుపోయి స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆదానే స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తే ప్రజలు చీకట్లో మగ్గాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు . సూపర్ సిక్స్ ఎక్కడ అమలు చేశారో బహిరంగ చర్చకు రావాలన్నారు. అన్నదాత సుఖీభవ నేటికీ రైతు ఖాతాలు జమ కాలేదని భూ సమస్యలు మీ సర్వే సమస్యలు అనేక సమస్యలు రైతులను పట్టిపీడిస్తున్న అధికారం చేపట్టి సంవత్సరం దాటిన నేటికీ వాటిని పరిష్కరించకపోగా మంచి ప్రభుత్వం, సుపరిపాలన అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు . జగన్ ప్రభుత్వం లాగా నిరుద్యోగులను మోసం చేయమని ప్రతి ఏటా జనవరిలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు నేటికీ భడితే చేయకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు . సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లడుతూ సూపర్ సిక్స్ అడుగుతే వారి నాలుకు మందమండటం చంద్రబాబుకు తగునా అని వారు తీవ్రంగా ప్రశ్నించారు . గతంలో లాగే గాలిలో మెడలో కడుతున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధి పైన రాజధాని నిర్మాణం పైన రైతు కార్మిక ప్రజల సమస్యల పైన స్పష్టమైన ప్రణాళికతో సామాజిక ఆర్థిక అభివృద్ధి చేయలేదన్నారు . ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అలుపెరగని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు నేటికీ విచారణ చేపట్టలేదని ఇందులో కూటమి నాయకులు భాగస్వామ్యం ఉందని వారు తెలిపారు . ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు శివారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ , ఎల్ నాగ సుబ్బారెడ్డి ఎస్ వెంకటసుబ్బయ్య రామయ్య వెంకటశివ బాదుల్లా భాగ్యలక్ష్మి విజయలక్ష్మి సుబ్రహ్మణ్యం వేణుగోపాల్ చంద్రశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ వెంకటరమణ పెంచలయ్య విజయమ్మ నాగేష్ నరసింహ రవి కేశవ మరియు బద్వేల్ నియోజకవర్గంలోని శాఖ కార్యదర్శులు కౌన్సిల్ సభ్యులు పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొన్నారు

## జగన్మాత ఈశ్వరీ మహాదేవి సన్నిధానం పునర్నిర్మాణం చేపడతాం...

**దాతలు ముందుకు రావాలి...**

**భగవత్ స్వరూప భక్తులకు పిలుపు...**

**మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమార స్వాములవారి విజ్ఞప్తి...**

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి పెద్ద కుమారుడు గోవిందస్వాముల వారి పెద్ద కుమార్తె అయిన జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి అమ్మవారు సజీవ సమాధి నిష్ఠ వహించి ఉన్న దేవాలయమును పునః నిర్మించాలనే సంకల్పంతో ముందుకు వచ్చామని, అందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని, దానికి తగ్గట్టుగా శ్రీ ఈశ్వరిదేవి మఠం తరఫున కూడా నిధులను జమ చేయాల్సిన అవసరం తమపై ఉన్నదని, అందుకోసం దాతలు ముందుకు రావాలని, భగవత్ స్వరూపులైన భక్తులకు శ్రీ ఈశ్వరిదేవి మఠం మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీరశివకుమారస్వాములవారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల క్రితం నిలకొని ఉన్న శ్రీ ఈశ్వరీమాత సన్నిధానం పునర్నిర్మాణం కోసం మనకు ఒక అపూర్వమైన అవకాశాన్ని అమ్మవారు కరుణించారని తెలియజేయడంలో మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ గౌరవనీయ ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, దేవాదాయ శాఖా మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు, మరియు




మైదుకూరు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీయుత పుట్టా సుధాకర్ యాదవ్ గారు సమర్థించగా, ఈ పవిత్ర కార్యానికి మూడు కోట్ల రూపాయల (3 కోట్లు) ప్రభుత్వ నిధులు మంజూరు చేయబడ్డాయన్నారు. ఈ నిధులు ప్రారంభించాలంటే మనం 20% మ్యాచింగ్ గ్రాంట్ (అంటే 60,00,000 - అరవై లక్షల రూపాయలు) 20 రోజులలోపు ప్రభుత్వానికి చూపించి డిపాజిట్ చేయాలన్నారు. ఇది అత్యవసరమైన మరియు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన క్షణమని మఠాధిపతి పేర్కొన్నారు. ఈసారి పునర్నిర్మాణం మన తరం చేత జరుగుతోందని, ఇది మామూలు నిర్మాణం కాదు, మన తరం చేత ప్రారంభమై మన పిల్లలు, మనమరాలు, మునిపిల్లలు గుర్తుపెట్టుకునేలా ఒక శాశ్వత మందిర నిర్మాణం. సుమారు 300 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత మందిరాన్ని, మనం ఇప్పుడు శిలా మందిరంగా పునర్నిర్మించబోతున్నామని ఆయన తెలిపారు. ఇది నిజంగా ఒక సువర్ణావకాశం, మన పుణ్యమైన సేవ ద్వారా భవిష్యత్ తరాలకు ఒక ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించాలని మఠాధిపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో, భక్తులకు మార్గదర్శకంగా డొనేషన్ వివరాలతో కూడిన పాంప్లెట్లు కూడా ఇవ్వబడ్డాయన్నారు. అందులో ఎంత మొత్తం విరాళం సమర్పిస్తే ఏవిధమైన ప్రాధాన్యతలు దాతలకు లభిస్తాయో స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. అయితే అందులో పేర్కొన్న మొత్తం కంటే తక్కువ లేదా ఎక్కువ మొత్తం కూడా మనం ఆదరించగలమని మఠాధిపతి తెలిపారు. శ్రీ ఈశ్వరి మాత అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి మీరు స్వయంగా విరాళం సమర్పించండి, లేదా మీకు తెలిసినవారికి తెలియజేసి, వారు కూడా ఈ పవిత్ర యజ్ఞంలో భాగం కావాలి అని ప్రోత్సహించండని ఆయన పిలుపునిచ్చారు. ఈ దైవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు శక్త్యానుసారం సాధ్యమైనంత మేరకు తోడ్పాటును అందించండని, మనందరం కలిసి, మన భక్తి మరియు సేవలతో ఈ మందిర పునర్నిర్మాణాన్ని విజయవంతం చేద్దామని స్వామి వారు పేర్కొన్నారు.


తమ వంతు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విరాళాలు సమర్పించి శ్రీ ఈశ్వరీ మాత ఆశీస్సులతో శాశ్వత కీర్తితో వర్ధిల్లి తరింప కోరుచున్నామని ఆయన తెలిపారు.

జై ఈశ్వరాంబ జై, జై జగన్మాత జై అనే నామంతో మొదలు పెట్టండి. దాతలుగా ముందడుగు వేయండి. ఈ బృహత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దాతలకు, భక్తులకు, ప్రజలకు ,అభిమానులకు మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీరశివకుమారస్వాములవారు పిలుపునిచ్చారు. మరియు శ్రీ ఈశ్వరిదేవి మఠం కార్యనిర్వనాధికారి జగన్మోహన్ రెడ్డి కూడా దాతలు ముందుకు వచ్చి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మఠం అకౌంట్ నెంబరు అకౌంటు నెం. 286111010000023 %IFSC Code : UBIN%0828611, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోమిరెడ్డి పల్లె ( బ్రహ్మంగారిమఠం ).

మరిన్ని వివరాల కొరకు మఠం ఫోన్ నెంబర్ 9490486064 ను భక్తులు సంప్రదించగలరు.

# మీ భూమిని మీకు తెలియకుండా .....

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మీ భూమిని మీకు తెలియకుండా ఇతరులు ఎవరైనా

ఇతరుల పేరు మీదికి మారిస్తే విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. తప్పు చేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు విషయంలో ఒక్కరి భూమి మరొక్కరి 1బి అడంగల్ మంజూరు చేస్తే ఆడంగల్ మరియు 1బి కరెక్షన్ కోసం రైతులు %=ా=% చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ వెళ్ళవలసిన అవసరం లేదు. సంబంధిత తహసిల్దార్ గారికి అర్జీ పెట్టుకోవాలి (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి) మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పసుపుస్తకం మంజూరు చేసినందుకు గాను విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు పై అధికారులు చర్యలు తీసుకొనకపోతే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు క్రిమిల్ అప్పీల్ నెం 1837/2019 కింద శిక్ష అర్హులు. తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు పై అధికారుల అనుమతి అనవసరం.

ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది. మీ భూమి ఇతరుల పేరు మీదికి మారిందని. ఎ ఒక్కరు టెంక్షన్ (ఆందోళన ) పడకూడదనే ఉద్దేశంతోనే ఈ అంశాలను తెలియజేస్తున్నారుకనీసం 50 మంది భూ సమస్యలో ఉన్న రైతుల్ని

కాపాడగలుగుతామని ఆశిద్దాం..

## రప్పా రప్పా అంటే చూస్తూ కూర్చుంటామా.?

**అమరావతి, ఉదయం న్యూస్**



మాట్లాడితే రప్పా రప్పా అంటూ బెదిరిస్తున్నారు వారి తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరు కుంటామా? అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. తాము అనేక పోరాటాలు చేసి, ఉద్యమాలు నిర్మించి ఈ స్థాయికి వచ్చామని తెలిపారు. ప్రజలు తమను బలంగా అక్కున చేర్చుకున్నారని చెప్పారు. అలాంటి తమకు ఈ బెదిరింపులు ఒక లెక్కకాదని చెప్పారు. బెదిరింపు రాజకీయాలు చేసే వారికే గత పాలకులను ప్రజలు ఎక్కడ పెట్టారో ఇప్పుడు చూస్తున్నారన్నారు. ఆయన మీడియాతో

చిట్ చాట్‌గా మాట్లాడుతూ. వైసీపీ హయాంలో లిక్కర్ కేసుపై స్పందించారు. 2019 ఎన్నికల ముందు రాష్ట్రంలో మద్యం నిషేధం చేస్తామని, విడతల వారీగా తగ్గిస్తామని చెప్పిన వారు విచ్చలవిడిగా ధరలు పెంచి ప్రజల సొమ్మును దోచుకున్నారని అన్నారు. డబ్బు పోతే పోయింది. జనాలు కూడా చచ్చిపోయారే నాసిరకం లిక్కర్‌ను అంటగట్టి లివర్, కిడ్నీ సమస్యలు వచ్చేలా చేసి చంపేశారే, అని పవన్ వ్యాఖ్యానించారు. మద్యం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ తరువాత ఏం చేశారని నిలదీశారు.

మద్యం కుంభకోణంలో అంతమందిని అరెస్టు చేశారు. ఇంత మందిని అరెస్టు చేశారు అని చెబుతున్నారు. తప్పులు చేశారు కాబట్టే వారిని అరెస్టు చేశారు. అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు ప్రజల సొమ్మును, వారి ఆరోగ్యాన్ని కూడా దోచుకుని పీల్చి పిప్పిచేసిన వారిని ఏమి చేయాలని ప్రశ్నించారు. పైగా నంగనాచి కబుర్లు చెబుతున్నారంటూ ఎద్దేవా చేశారు. తప్పులు చేసి పైగా ఎదురు దాడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఈ పేపర్ పులులకి, తాటాకు చప్పుళ్లకి కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడేది లేదన్నారు. కేసు విచారణ ముమ్మరంగా సాగుతోందని పవన్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవ్వరినీ వదిలేది లేదని హెచ్చరించారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను బుధవారం ఢిల్లీలోని మంత్రి చాంబర్లో కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి కలిసి రాయలసీమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు రైల్వే శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించి అనంతరం వాటిపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కడపలోని రాయచోటి రోడ్డులో ఊటుకూరు, పక్కృతి నగర్ తదితర ప్రాంతాల వాసుల రాకపోకలకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశానన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని రైల్వే శాఖ దృష్టికి తీసుకొచ్చాని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఎల్ సి 122 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశానన్నారు. చెన్నై-అహ్మదాబాద్ మధ్య నడిచే హంసఫర్ ఎక్స్ ప్రెస్ ను కడపలో స్టాపింగ్ ఇవ్వాలని కోరానన్నారు. తిరుపతి - షిరిడీ మధ్య నడుస్తున్న రైలును రోజువారీగా నడపాలని మంత్రికి తెలిపాను అన్నారు. ఎన్ని విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు.

## త్వరలో శెట్టివారిపల్లి చెరువుకి తెలుగుగంగ జలాలు!!!

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



తెలుగుగంగ జలాలు చల్లబసాయపల్లి దగ్గర ఉన్న ఎస్ ఆర్ వన్ నిండి ఎస్ ఆర్ టు కి క వెళ్తున్నందున, చెరువులని తెలుగుగంగ జలాలతో నింపే ప్రక్రియలో భాగంగా, రైతు బాంధవుడు, మన గౌరవ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాలతో... ఎస్ ఆర్ వన్ నుండి నుండి శెట్టివారిపల్లి తూము వరకు ఎటువంటి పూడికలు/గండ్లు లేకుండా, నీటిని సజావుగా చేర్చే ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది.

## ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మహిళలకు అసలైన గౌరవం: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందించడం వారికి దక్కిన అసలైన గౌరవమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో సంబరాలు నిర్వహించారు.

ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతోమంది విద్యార్థులు, చిరు ఉద్యోగులు, కూలీలు, పట్టణంలో పాలు కూరగాయలు అమ్ముకునే మహిళలకు ఎంతగానో ఆర్థిక వెసులుబాటును కల్పించిందని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ ఖర్చు ఆదా చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అద్దె బస్సులకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను యజమానులుగా చేయడం గొప్ప విషయమని అన్నారు. అద్దె బస్సుల విధానం ద్వారా మహిళలకు ప్రతినెలా ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత పథకాలు అమలు చేస్తూనే వారిని ఆర్థిక సాధికారత దిశగా తీసుకెళ్తున్నందుకు సాటి మహిళగా ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తే సమాజంలో మరింత గౌరవప్రదంగా ఉంటారని సూచించారు. కరీంనగర్ రీజియన్ లో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల 83 లక్షల ప్రయాణాలు చేశారని, 201.82 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. ఆర్టీసీలో మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం వల్లవారికి ఆర్థికంగా ఉపయోగకరంగా ఉందని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీకి కావలసిన సహకారం అందిస్తున్నామని తెలిపారు. బస్టాండ్లలో ఎలాంటి ఘటనలూ జరగకుండా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర సేవలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బస్టాండ్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ని పరిశీలించారు. ఆర్టీసీ బస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి రాజు, అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, డిపో మేనేజర్ విజయ మాధురి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి

**పోరుమామిళ్ల (బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి**



పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి గ్రామానికి చెందిన పేట పెద్ద శివయ్య కుటుంబానికి ఇటీవల కారును మినీ లారీ ఢీకొట్టడంతో మే జరు యాక్సిడెంట్ జరిగింది ఈ ప్రమాదంలో శివయ్యకు వారి భార్యకు వారి కుమారునికి వారి కోడలికి పెద్ద దెబ్బలు తగలడం జరిగింది వారి ఇంటికి వచ్చిన సందర్భంగా వారిని పరామర్శిం చడానికి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు వారి కుటుంబాన్ని కలవడం జరిగింది ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా 13,500 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు

**తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల వ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 13,500 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా నమోదు అయ్యారని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. బుధవారం రోజున స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకంకు సంబంధించి 574 మంది రైతులు ఎన్పీసీఐ లింకు చేసుకోలేదని,కావున ఎన్పీసీఐ పెండింగ్ జాబితాలో గల రైతులు త్వరితగతిన ఎన్పీసీఐ లింక్ చేయించుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. ఎన్పీసీఐ పెండింగ్ లో ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన నగదు జమఅవ్వదని ఆయన రైతులకు తెలియజేశారు. అదేవిధంగా కౌలుతో పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులను తీసుకోవాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రైతులకు సరిపడా యూరియా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని ఆయన తెలియజేశారు. రైతులకు ఏవైనా సమస్యలు సందేహాలు ఉంటే తమ పరిధిలోని గల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మీనారాయణ,మల్లేష్,సరస్వతి, ఎంపీఈఓ స్రవంతి,వీఏఏ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులకు ఘన సన్మానం



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన తుగ్గలి సచివాలయ ఉద్యోగులకు బుధవారం రోజున తుగ్గలి గ్రామ సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విలేజ్ సర్వేయర్ రాజేంద్ర కు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్ కు,డిజిటల్ అసిస్టెంట్ అశోక్ కు, వీఏఏ లోహిత్ కుమార్ కు,మహిళా పోలీస్ శాంతకుమారి కు, ఏఎన్ఎం మహాలక్ష్మి కు తోటి సచివాలయ ఉద్యోగులు శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ విధి నిర్వహణలో బదిలీలు సర్వసాధారణమని,ప్రజలకు ప్రభుత్వ సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్,డిజిటల్ అసిస్టెంట్ చిన్న ఎల్లప్ప,మహిళా పోలీస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీమ కరువు నేలలపై హంద్రీనీవా నీళ్లు

**రాయచోటి, జూలై 23: (ఉదయం ప్రతినిధి )**



హంద్రీనీవా నీళ్లతో రాయలసీమ పుడమి తల్లికి జల హారతి ఇస్తామని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూడు రోజుల క్రితం మల్యాల వద్ద హంద్రీనీవా నీళ్లు గౌరవం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీళ్లు వదిలారని పది రోజుల్లో రాయలసీమలోని నాలుగు జిల్లాల్లోని హంద్రీనీవా కాలవకుండా నీళు గలగల పారుతాయని వివరించారు. సీమలోని కరువు నేలలపై హంద్రీనీవా నీళ్లు గలగలలు తో పుడమి తల్లిని తడిపి రైతుల ఆశలు నెరవేర్చుతామని చెప్పారు. మరో రెండు మూడు రోజుల్లో కర్నూలు జిల్లాను పూర్తి చేసి అనంతపురం అనంతపురం జిల్లా అంతా హంద్రీనీవా కాలువలలో నీళ్లు నిండుగా పారి వారం రోజుల్లో కడప అన్నమయ్య జిల్లాలో నీళ్లు ప్రవహించి ఆ పిమ్మట చిత్తూరు జిల్లా చేరుతాయని విపులంగా వివరించారు పది రోజుల లోపల ఈ హంద్రీయవా నీళ్లు కుప్పంకు చేరి రాయలసీమ రైతాంగానికి హంద్రీనీవా నీళ్లు అందించి రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకుంటామని గట్టిగా చెప్పారు. రాయలసీమ ను సస్య శ్యామలం చేసే దిశ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ. తీసుకున్నారని తెలిపారు. నాలుగు జిల్లాల రైతాంగానికి ఉపయోగపడే విధంగా హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువలను రూపొందించడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన లో రాయలసీమ బిడ్డని అని చెప్పుకొని సీమ కే అన్యాయం చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది లోనే హంద్రీనీవా ఫేజ్1, ఫేజ్ 2 కి రూ.3873 కోట్లు ఖర్చు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు పేర్కొన్నారు.

:రాయలసీమ ను సస్య శ్యామలం చేసే దిశ గా రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను 1996 మార్చి 11 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే విధంగా నాలుగు జిల్లాల రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్ట్ ను ఫేజ్ 1, ఫేజ్ 2 గా రూపొందిమంత్రి క్యాంపు కార్యాలయంలో మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి లోనిప్రభుత్వ ఆసుపత్రి2.వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో గల అన్నా క్యాంటీన్ల ద్వారా పేద ప్రజలకు ఉచిత అన్నదానం చేయుటకు రూ.2 లక్షల రూపాయలను రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి విరాళంగా అందజేశారు. బుధవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చు చేసి నీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గం నుండి 20 మంది లబ్ధిదారులకు 25.30 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. బుధవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు మౌర్య రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. పీలేరు నియోజకవర్గం పీలేరు టౌన్‌లోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రహమతుల్లా కుమారుడు అస్లాం ఖాన్ నిశ్చితార్థ వేడుకలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు,యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

# టిడిపి మండల అధ్యక్షుడి గా లోక్కోయి మహదేవ్ ఏకగ్రీవం

**/అరకులోయ ఉదయం న్యూస్/**



అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడి ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు. అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ వీ రిసార్ట్స్ లో మండల అధ్యక్షుడుగా పద్మాపురం మాజీ సర్పంచ్ లో లోక్కోయి మహాదేవ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అరకులోయ టిడిపి బలోపేతమే లక్ష్యంగా పంచాయతీ అధ్యక్షులు వివిధ పంచాయతీ కమిటీలు పార్టీ నాయకులను సమిష్టిగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష ఎన్నికలో పంచాయతీ అధ్యక్షులు పంచాయతీ కమిటీలు టిడిపి శ్రేణులు పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. అలాగే ముంచంగిపుట్టు, డుంబ్రిగూడ, అరకులోయ మండలాల అధ్యక్ష ఎన్నిక, మండలాల తెలుగుదేశం పార్టీ, గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు విజ్ఞప్తి మేరకు ప్రతి గ్రామాలలో పంచాయతీ అధ్యక్షులు గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా టిడిపి శ్రేణులు ఎన్నుకున్నామని స్థానిక నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం అరకులోయ పద్మాపురం (వి రిసార్ట్స్)లో మూడు మండలాల, మండల అధ్యక్ష ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అరకులో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అధ్యక్ష, అరకు పార్లమెంట్ పరిశీకులు హర్షవర్ధన్ ఆధ్వర్యంలో అరకు నియోజకవర్గ పరిశీలకులు శివరామకృష్ణ రాజు,మండల పరిశీలకులు పండు రాజు, పాంగి రాంబాబు, వంజరి చిరంజీవి నాయుడు సమక్షంలో మండలాల మండల అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవంగా టిడిపి శ్రేణులు మండల గ్రామ పంచాయతీ కమిటీలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ దాసుబాబు, మండల అధ్యక్షుడు మహాదేవ్, లక్ష్మి, భీమరాజు, నాగరాజు, రెహమాన్, మూడు మండలాల పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుకార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో పొలంపిలుస్తోంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

ఈ రోజు చాగలమర్రి మండలంలోని మల్లెవేముల గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మొక్క జొన్న పంటలో తీసుకోవలసిన సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఎక్కువ యూరియా వాడకం వల్ల మొక్కజొన్న పంటకు అనేక నష్టాలు కలుగుతాయి.
మొక్కల సున్నితత్వం పెరుగుతుంది. యూరియా అధికంగా వాడితే మొక్కలు ఎక్కువ పచ్చగా, ఎక్కువ మెత్తగా మారుతాయి.
మొక్కలు సున్నితంగా మారడం వలన చీడపీడలు అధికమయ్యే అవకాశముంది. అధిక యూరియా నేలలోని ప్రయోజనకరమైన సూక్ష్మజీవులను చంపుతుంది. సూచించిన మోతాదులో మాత్రమే యూరియాను వాడాలి.
పోషక సమతుల్యత ద్వారా మొక్కలకు ఇతర అవసరమైన పోషకాలను కూడా అందించాలి.
సేంద్రీయ ఎరువులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయి. అదే విధంగా దిగుబడి ఆధారంగా ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన క్రింద మొక్కజొన్న, మినుము, జొన్న, ఎండు మిర్చి మరియు వాతావరణ భీమా క్రింద వేరుశనగ, పత్తి, అరటి పంటలకు భీమా కొరకు రైతు వాటాగా ప్రీమియం చెల్లించుటకు ఈ నెల 31 తేదీ వరకు వరి పంటకు ఆగస్ట్ 15 తేదీ వరకు అవకాశం కల్పించినందున ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## భారతదేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ మార్గం



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నేడు స్వరాజ్యం నా జన్మ హక్కు అని చాటి చెప్పి బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా భారతీయ ప్రజలను ఉత్తేజపరిచిన జాతీయ ఉద్యమ పితామహుడు మహానేత లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి మరియు భారతదేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ మార్గంలో బ్రిటిష్ వారిని గడగడలాడించి తనకు తాను ఆత్మార్పణ చేసుకున్న విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో దొర్నిపాడు లో శ్రీ వాణి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్ లో కరస్పాండెంట్ జెడి గిరి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా దొర్నిపాడు మండలం విద్యాశాఖ అధికారి ఎం మనోహర్ రెడ్డి మరియు ఎంఈఓ టు కే రామచంద్రయ్య మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం స్వాతంత్ర్య సమరయోధులైన బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటాలకు పూలమాలతో ఘనమైన నివాళులర్పించి భారత్ మాతాకీ జై, బాలగంగాధర్ తిలక్ కి జై, చంద్రశేఖర్ ఆజాద్ కి జై, వందేమాతరం, జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా దొర్నిపాడు మండల విద్యాశాఖాధికారులైన ఎం మనోహర్ రెడ్డి మరియు కె రామచంద్రయ్య అపుస్మ అధ్యక్షులు టి అమీర్ భాష కరస్పాండెంట్ జెడి గిరి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రేరణ వ్యక్తిగా సమాజంలో జాతీయ భావాలను నింపిన మహానేత అని కొనియాడారు చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో విప్లవ పోరాటంతో బ్రిటిష్ వారిని ఎదిరించి యువతలో స్వాతంత్ర్య విప్లవ జ్యోతిని రగిలించి విప్లవ వీరుడు నేటి మన స్వేచ్ఛకు ఎందరో స్వాతంత్ర సమరయోధులు వారి జీవితాల్లో త్యాగం చేసిన వారిని స్మరించుకొని నివాళి అర్పించి వారి ఆదర్శాలను మార్గాలను నడుచుకొని దేశభక్తితో సమాజంలో మంచి పౌరులుగా రాణించాలన్నారు

## D.E.F ఆవిర్భావ దినోత్సవం

**ఆదోని =ఉదయంన్యూస్):**



ఈ మంగళవారం దివ్యాంగుల సాధికారత ఫోరం(D.E.F )ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కర్నూలు జిల్లా, కర్నూల్లో కల్లూరు రిజిస్ట్రేషన్ దగ్గర "శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం"లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కర్నూలు జిల్లా నుండి దివ్యాంగులు దాదాపుగా 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రాజకీయాలో దివ్యాంగులకు రాజకీయ పరంగా చట్టసభల్లో సీట్లను కేటాయించాలని " ,,,,,,,, మన భారత దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు దివ్యాంగులను రాజకీయ స్వార్థానికి ఓటు హక్కుదారుడుగానే ఉపయోగించినాడు తప్ప.. ఏ ఒక్క రాజకీయ పదవులను దివ్యాంగులకు ఇచ్చిన,, సందర్భాలు లేవు..... కావున భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోనీ,, దివ్యాంగులారా మీరు ఎంత కాలం రాజకీయ నాయకుల పల్లకిలు మోస్తారు మనం కూడా రాజకీయ అధికారం సాధించుకుందాం రండి రాష్ట్రంలో 12 అసెంబ్లీ స్థానాలు,, 5 పార్లమెంట్ స్థానాలు రిజర్వ్ చేసుకుందాం అని సభ దద్దరిలే విధంగా కమతం వెంకటేష్ దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది... "పోరాడితే పోయేది ఏమి లేదు, బానిస సంఖ్యలు తప్ప",,, కావున దివ్యాంగులర మన భవిష్యత్తును ముందు తరాలను దృష్టి ఉంచుకొని మీరు ప్రతి సభకు కచ్చితంగా హాజరై మన సమస్యలను ఏ విధంగా తీసుకుపోతే మనం ఈ రిజర్వేషన్లు సాధిస్తాము అని ప్రణాళికను వేసుకుందాం అని తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బీసీ నాగరాజు,,, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్,,,, ప్రధాన కార్యదర్శి ,,, మల్లెల ఆల్ఫ్రెంట్ రాజు నీలం జోష్ బాబు ,,, ఆర్డిటి సంస్థ తిప్పన దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరన్న,,, ఎం ప్లస్ యూనియన్ కార్యదర్శి కృష్ణుడు కార్యకర్త యువరాజ్,,, మధు మరియు మధు తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం






## ఎస్.ఎఫ్.ఐ ఆస్పరి నూతన మండలం కమిటీ ఎన్నిక - SFI

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్ )

విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం లిఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రవి తెలిపారు. ఆస్పరి లో స్థానిక ఎస్సీ హాస్టల్ ఆవరణంలో ముఖ్య నాయకుల సమావేశం అనంతరం ఎస్.ఎఫ్.ఐ ఆస్పరి మండలం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పని చేస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

ఆస్పరి మండలం నూతన కమిటీ12 ఆస్పరి మండలం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన మండలం కమిటీ అధ్యక్షులు గా ధనుంజయ్ మండలం కార్యదర్శి , తరుణ్ కమిటీ సభ్యులుగా, 10మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ...రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, పిలుపుతో పాటు ప్రభుత్వ విద్యారంగ సమస్యలు ఏర్పాటు చేసేంత వరకు అదే విధంగా, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా, ఎయిడెడ్ విద్యా సంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చరణ్ మంజునాథ్ మహేష్ నిర్వహిస్తామని తెలిపారు.

## LOC అందజేసిన ఎమ్మెల్యే

### వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం మల్కుమియన్పల్లి గ్రామం

(ఉదయం న్యూస్ )



వసురాం తండా కు చెందిన పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు రూ. 1,20,000 విలువగల LOC నీ బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారుఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి గారినీ LOC మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం తరపున 1లక్షా 20 వేల రూపాయల విలువగల LOC నీ మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారుతమ వైద్య సేవ కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గారికి బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నష్టాల్లో కూరుకుపోయిన RTCకి లాభాలు చేకూర్చింది కాంగ్రెస్

మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించింది



వనపర్తి (ఉదయం న్యూస్ )

డిసెంబర్ 9, 2023 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ప్రారంభించి నేటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళలకు సన్మాన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము తెలంగాణ సెంటిమెంట్ మీద అధికారం పొంది ఆర్టీసీని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీకి పూర్వవైభం తీసుకురావడంతో పాటు మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు.తద్వారా 2023 డిసెంబర్ 9 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, ఇందుకు ప్రభుత్వం తరపున ఆర్టీసీకి రూ. 6680 కోట్లు విడతల వారిగా చెల్లించడం జరిగిందన్నారు.ఆర్టీసీకి ఆక్యుపెన్సీ పెరిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వనపర్తి బస్ డిపో ద్వారా 2014 నుండి 2023 వరకు ఆర్టీసీ రూ. 57 లక్షలు ఆర్జిస్తే, డిసెంబర్, 9 నుండి ఒక్క సంవత్సరంలోనే రూ. 12.4 కోట్లు, 2024-25 లో 23.09 కోట్లు, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కోట్లు లాభం ఆర్జించినట్లు తెలితాజేశారు.అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తున్నందుకు ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం, సోలార్ విద్యుత్ వంటి అన్ని పథకాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం

జరుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో వనపర్తి జిల్లాను సందర్శించనున్నారనీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసి ప్రాత.భోయసవం చేయనున్నారని తెలిపారు.అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఏ కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రతినిధులు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని డివిజన్‌లో ప్రజా ప్రతినిధులు

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)



ఆదోని డివిజన్ లో కొన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి కేజీవీబీ టీచర్స్ పైన, ప్రజా ప్రతినిధులు చెప్పిన వాళ్లకు సీట్లు ఇవ్వలేదు. అని, ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తూ పై అధికారుల నుండి భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆదోనిలో జరుగుతున్నటువంటి విద్యా వ్యవస్థలో లోపాలపై లోతుగా విచారణ చేసి ఎవరి తప్పు ఉంటే వారి పైన తగిన చర్యలు తీసుకోవాలని DSF, PDSO విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము.. అంతేగాని కేవలం కొంతమంది చెప్పారు అని సీట్లు ఇవ్వలేదని స్థానికంగా ఉన్నటువంటి ప్రిన్సిపల్ పై, రాజకీయ ఒత్తిడీలు పై అధికారుల నుండి తీసుకోవడం కరెక్ట్ కాదు. ఇలాంటివి జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి, అంతేకానీ ఎవరో చెప్పారని సీట్లు ఇచ్చినట్లయితే రానున్న రోజుల్లో తల్లిదండ్రులను సమీకరించి ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.... ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు...

ఆదోని డివిజన్ లో ప్రజా ప్రతినిధులు ఒత్తిడి వల్ల రిజర్వేషన్, ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్ ద్వారా చదువుతున్న కొంతమంది విద్యార్థులకు ప్రభుత్వ కేజీబీవీ విద్యా సంస్థలలో సీట్లు రాకుండా పోతున్న పరిస్థితి ఏర్పడింది..PDSO,DSF

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి PDSO రాష్ట్ర నాయకులు తిరుమలేష్DSF జిల్లా అధ్యక్షుడు ఉదయ్ మాట్లాడుతూ...

## బీసీ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని విద్యార్థి జేఏసీ నాయకుల డిమాండ్.

కర్నూలు: (ఉదయం న్యూస్ )

కర్నూలు జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు, అఖిల భారత బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వాల్మీకి బాలకృష్ణ ల బృందం జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ప్రసూన గారికి విద్యార్థి సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" సంక్షేమ హాస్టల్లో లో వసతి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలని, విద్యార్థులకు సన్న బియ్యం ద్వారా భోజనము అందించాలని, ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో ట్యూటర్ని ఏర్పాటు చేసి వారికి గౌరవ వేతనం సకాలంలో విడుదల చేయాలని, పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ప్రతినెల హాస్టల్ బిల్లును ప్రభుత్వం ఇలాంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని, విధులకు సక్రమంగా హాజరు కాకుండా వ్యక్తిగత కార్యకలాపాల్లో బిజీగా ఉన్న వార్డెన్ లపై చర్యలు తీసుకోవాలని, ప్రతి సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని" విద్యార్థి నాయకులు కోరారు. ధన్యవాదాలు! పగడాల ఆనంద్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు బీసీ స్టూడెంట్ ఫెడరేషన్.

## నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు

తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం.




కర్నూలు, 23-07-2025స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్, యూరియా పంపిణీ, తాగునీరు అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్ లతో, ఎంపిడిఓలు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, తదితరులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు



కర్నూలు, 23-07-2025కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం వద్ద హంద్రీ నీవా విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు

## త్రాగునీరు వృథా కాకుండా పైపులైన్ మరమ్మత్తులు చేపట్టండి.



కమిషనర్ ఎన్.మౌర్య

నగరంలోని ప్రజలకు సరఫరా అయ్యే త్రాగునీటి పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీరు వృథా కాకుండా అరికట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని 45 వ వార్డులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను కార్పొరేటర్ అనీష్ కుమార్, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలుచోట్ల త్రాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృథా అవుతోందని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలని అన్నారు. త్రాగునీటి తో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మూర్తి, డి.ఈ.లు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# ఆ పేద కుటుంబమే ఓ సరస్వతీ నిలయం

ముగ్గురు ఆడబిడ్డలు కలెక్టర్లు తండ్రి చనిపోయాడు తల్లి దినసరి కూలీ

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి .**



రాజస్థాన్ రాష్ట్రం నుండి సివిల్స్ సర్వీసెస్ కు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెల్లు కమల, గీత, మమత లు పరీక్షలకు హాజరయ్యారు. ఆ ఫలితాలు రానే వచ్చాయి .ఆ ఫలితాలలో వీరికి 32,64,128 ర్యాంకులు వచ్చాయి. ఆ ముగ్గురు అక్క చెల్లెలు కమలా ,గీత ,మమత లు కలెక్టర్లుగా ఎన్నికయ్యారు. వీరి కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తే తండ్రి చనిపోయాడు, తల్లి దినసరి కూలీ మరియు రజక కులవృత్తి చేస్తూ ఒక తల్లి గా వారిని పోషించడమే అసాధ్యం ఒకెత్తు అయితే ఆ తల్లి పేరు ను,వంశ గౌరవాన్ని నిలిపిన ముగ్గురు కుమార్తెలు (దేవతలు) నిజం గా సరస్వతులే ఎన్నో అవకాశాలు, ఆర్థిక వనరులు, కుటుంబ ఇబ్బందులు లేకున్నా అన్ని రకాల సౌకర్యాలు ఉన్నా, రాజకీయం గా ఉన్న ఇలాంటి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే సాధ్యం కాని రీతిలో వీరు మనకు మన పిల్లల కు భావి భారత పౌరులకు స్ఫూర్తి దాయకం. వెయ్యి ఏనుగుల బలం,వారి ధృఢ సంకల్పం, ఆత్మ విశ్వాసం చూస్తే మనం నమ్మలేని నిజాలు గా ఉన్నాయి,ఒకే కుటుంబం లో ఒక్క రికీ సివిల్ సర్వీసెస్ (%ూూ%లుగా సెలెక్టు) రావడమే గొప్ప అయితే అలాంటిది. ఒకే ఇంట్లోనే ముగ్గురు అమ్మాయిలకు అది రజక బిడ్డ లకు సివిల్స్(కలెక్టర్ లు కావడమంటే) రావడమంటే ఎంతో గొప్ప విషయం వీరిని ఆవిధంగా పెంచి పోషించిన ఆమాతృమూర్తికి శతకోటి వందనాలు అలాగే ఇంతటి అత్యున్నత స్థాయి కి చేరుకున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లకు అభినంద

# కూటమి పాలనలోనే సీమ సస్యశ్యామలం

**డీసీసీబీ చైర్మన్ సూర్య నారాయణరెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కూటమి ప్రభుత్వ హయాంలోనే రాయలసీమకు న్యాయం జరుగుతోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ భాష అన్నారు. మంగళవారం బద్వేలులో డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిలోనే హంద్రీనీవా సుజల స్రవంతి ఫేస్ వన్.. ఫేస్ టు పనులకు 3,873 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టుల విషయంలో రాయలసీమకు పూర్తిగా అన్యాయం. చేశారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమను సస్యశ్యామలం చేసే విధంగా చర్యలు. చేపట్టడం జరిగిందన్నారు.హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు వల్ల రాయలసీమ సస్యశ్యామలం చేయాలని 1996 మార్చి 11వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు. కూటమిపాలనలో హంద్రీనీవా పై చేపట్టిన చర్యలు గురించి విపులంగా వివరించారు.జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టుల విషయంలో రాయలసీమకు పూర్తిగా అన్యాయం జరిగిందని పేర్కొన్నారు .హంద్రీనీవా ప్రాజెక్టును 1996 మార్చి 11వ తేదీన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని తెలిపారు



తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమను సస్యశ్యామలం చేసే విధంగా నాలుగు జిల్లాల రైతాంగానికి ఉపయోగపడే విధంగా హంద్రీనీవా స్రవంతి ప్రాజెక్టును ఫేస్ వన్.. ఫేస్ టు గా రూపొందించడం జరిగిందని తెలిపారు 13635 కోట్ల రూపాయలు వరకు పరిపాలన అనుమతులు కూడా ఇవ్వడం జరిగింది అని తెలిపారు దాదాపుగా 11535 కోట్ల రూపాయల వరకు టిడిపి ప్రభుత్వమే హంద్రీనీవా ప్రాజెక్టు ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు 2014 2019 సంవత్సరంలో హంద్రీనీవా ప్రాజెక్టుకు 4182 కోట్లు ఖర్చు చేసి 80% వరకు పనులు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు కాల్వ విస్తీర్ణాన్ని కూడా పది మీటర్ల నుంచి 16.5 మీటర్లు వెడల్పు చేసి 40 టి ఎం సి ఇలా నీరు తరలించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు టిడిపి ప్రభుత్వం 2014... 2019 వసంవత్సరంలో 12441 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే వైసిపి ప్రభుత్వం కేవలం 2011 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలోనే హంద్రీనీవా ప్రాజెక్టు ఫేస్ వన్ కింద మిగిలిన పనులు పూర్తి చేస్తానన్న హామీని జగన్ విస్మరించారని చెప్పారు జగన్ హయంలో బిల్లులు రాక పనులు కూడా ఎక్కడికక్కడే ఆగిపోయాయని 7.6. 2021వ తేదీన ఒక చీకటి జీవో నెంబర్ 30 ద్వారా 1977 కోట్ల రూపాయలకు అంచనాలు పెంచుకొని దోచుకునే ప్రయత్నం చేశారని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఫేస్ టు ఫేస్ వన్ కి 3,873 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని చెప్పారు ఫేస్ వన్ కింద 198000 ఎకరాలకు ఫేస్ టు కింద 404500 ఎకరాలకు రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో ఆరు లక్షల 2500 ఎకరాలకు సాగునీరు లభిస్తుందని తెలిపారు

మొత్తం 81 మండలాల్లో 33 లక్షలు మందికి తాగునీటి సరఫరా కు అవకాశం లభిస్తుందని చైర్మన్ తెలిపారు

## 47 లక్షలకు పైగా 'అన్నదాత సుఖీభవ' లబ్దిదారుల ఈకేవైసీ పూర్తి

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




47 లక్షలకు పైగా 'అన్నదాత సుఖీభవ' లబ్దిదారుల ఈకేవైసీ పూర్తిఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా శాటిలైట్ సర్వే ద్వారా పంటల వివరాలు సేకరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైతులకు అవసరమైన సమాచారాన్ని వారికి అందేలా చూడాలని సూచించారు. మరోవైపు ఇప్పటి వరకూ 47,41,792 మంది 'అన్నదాత సుఖీభవ' లబ్దిదారుల ఈకేవైసీ పూర్తైందని చెప్పారు. ఇ-పంట ద్వారా అర్హులను గుర్తించి, ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందాలని సూచించారు.



## అక్రమంగా యూరియా దాచి పెట్టిన వారిపై కేసు నమో చేస్తాం?

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

జిల్లాలో కొంతమంది వ్యక్తులు పౌల్ట్రీ ఫామ్ లలో ఫర్టిలైజర్ షాపులలో అక్రమంగా యూరియా దాచిపెట్టి రైతులకు మరియు ప్రభుత్వాన్ని ఇబ్బందికి గురి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, అర్బన్ వ్యవసాయ అధికారి శ్రీధర్, కొండపాక మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ సంయుక్తంగా పొన్నాల గ్రామ శివారులో ఉన్న అశోక్ లేలాండ్ సర్వీసింగ్ సెంటర్, పటేల్ డైరీ ఫార్మ్ కృష్ణ సాగర్, ఫర్టిలైజర్ షాప్ దుద్దెడ, రైస్ మిల్ బందారం, పైప్స్ ఫ్యాక్టరీ అంకిరెడ్డిపల్లి, తదితర అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ. యూరియాను దాచిపెట్టి, బ్లాక్ మార్కెట్ చేసిన, అక్రమంగా ఫార్మస్ లల్లో దాచిపెట్టిన, మరియు యూరియా విషయంలోఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చేర్యాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ

**చేర్యాల ప్రతినిధి, ఉదయం న్యూస్**



వైద్య సిబ్బంది మరియు వైద్యేతర సిబ్బంది హాట్ అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్. మెడిసిన్ స్టాక్ రిజిస్టర్, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చినయ్, ఆస్పత్రిలో మందుల అందుబాటు, సిబ్బంది హాజరు అన్ని సక్రమంగా జరిగి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వర్షాకాలం వ్యాధులు వ్యాపించకుండా చూడాలని అన్నారు. ప్రసవాల కోసం ఆసుపత్రికి వచ్చే వారిని ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేయొద్దని, ఆస్పత్రిలో పరిశుద్ధ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి డాక్టర్ సరిగా చూస్తున్నారా లేదా అని తెలుసుకొని వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమై వివిధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటది కాబట్టి ప్రతి ఒక్కరు వేడి చేసి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. అలాగే వైద్యం కోసం వచ్చే రోగులకు వారికి ఏ వ్యాధి వచ్చింది. వ్యాధి రావడానికి కారణం ఏమిటో వివరించి వైద్యం చేయాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వర్షాకాలం వ్యాధులు అధికంగా ప్రభావం చూపే సమయమని ప్రజలు అప్రమత్తంగా ఉండి వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలని, కాచి చల్లారిన నీటిని త్రాగాలని, చేర్యాల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్యులు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు తప్పకుండా వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి భవనాన్ని పరిశీలించి ఆస్పత్రి నిర్మాణం పూర్తయినందున మెయిన్ రోడ్ నుండి ఆస్పత్రి వరకు అప్రోచ్ రోడ్డు, ఆస్పత్రి ఆవరణలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇప్పటివరకు నిర్వహిస్తున్న ఆసుపత్రిలోని పరికరాలను కొత్త భవనంలోకి షిఫ్ట్ చేసి వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి డాక్టర్ ను మరియు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు దామోదర్, చేర్యాల తాసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్,తదితరులు ఉన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ.. ఆనందంలో రైతులు...

**ప్రొద్దుటూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ఇటీవల కురిసిన వర్షాల వల్ల కుందూ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో కుందూ నది కింద ఉన్న ఈ ప్రాంత ప్రజలు రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రొద్దుటూరు సమీపంలో నిండుగా ప్రవహిస్తున్న కుందూ నదిని చూసేందుకు ఆయా గ్రామాలతో పాటు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ప్రజలు కూడా తరలివస్తున్నారు. అంతేకాకుండా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

కామనూరు బ్రిడ్జి వద్ద మంగళవారం కుందూ నది నిండుగా ప్రవహిస్తోంది.

మరో పక్క %ఖజ% కెనాల్, మైలవరం కాలువల్లో నిండుగా ప్రవాహం కొనసాగుతోంది.

వీటి పరివాహక ప్రాంతంలో బావులు, బోర్లలో నీటిమట్టం పెరిగిందని ఈ ప్రాంత రైతులు ప్రజలు చెప్పడం విశేషం.దీంతో పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నట్లు వ్యవసాయ అధికారి వర హరికుమార్ తెలిపారు..నీటి వనరుల కింద మండలంలో వరి పంటను రైతులు ఎక్కువగా సాగు చేస్తారని ఆయనతోపాటు ఈ ప్రాంత రైతులు తెలిపారు.

## నాగిసెట్టిపల్లె చెరువు తూముకు కు కొత్త రూపం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టిపల్లె చెరువు తూము నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతున్నాయి. గత ఏడాది నీటిమట్టం అత్యధికంగా ఉన్న సమయంలో పాత తూము విరిగిపోయి చెరువులోకి పడిపోవడంతో ఇరిగేషన్ అధికారులు తాత్కాలికంగా తూమును మూసివేశారు.అనంతరం సంవత్సర కాలంగా చెరువులో నిల్వ ఉన్న నీరు లీకేజీ రూపంలో వెలుపలికి వెళ్లింది. అదే నీటిని రైతులు సాగుకు వినియోగించారు. అయితే దీర్ఘకాలిక పరిష్కారంగా కొత్త తూము నిర్మాణాన్ని కోరుతూ స్థానిక రైతులు అప్పట్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు మీడియా ద్వారా పలుమార్లు సమస్యను తెలియజేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.నాగిశెట్టిపల్లె రైతుల సమస్యను అత్యంత సీరియస్‌గా తీసుకున్న మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్వయంగా ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చలు జరిపి, తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేశారు. ప్రభుత్వ అంగీకారంతో నూతన తూము నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులను వేగవంతం చేశారు.ప్రస్తుతం తూము నిర్మాణం చివరి దశలో ఉండగా, రానున్న 15 రోజుల్లో రైతుల వినియోగానికి సిద్ధంగా ఉండబోతోంది. ఇదంతా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవ వల్లనే సాధ్యమైందని గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు."పుట్టా ఉండగా భయం వద్దు..."ఈ సందర్భంగా నాగిశెట్టిపల్లెలోని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ చెరువు తూము విరిగిపోవడంతో మా భూములకు నష్టం జరుగుతుందేమోనని భయపడ్డాం. కానీ పుట్టా సుధాకర్ యాదవ్ మాకు ధైర్యం చెప్పారు, వెంటనే స్పందించి నిర్మాణ పనులు మొదలు పెట్టించారు. పుట్టా గెలుపు అభివృద్ధి మలుపు, అంశాన్ని మరోసారి నిజం చేశారని రైతులు ఆనందాన్ని వ్యక్తం పరిచారు.గ్రామీణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ పట్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు .ఇలాంటి నాయకులే నిజమైన ప్రజానాయకులని నాగిశెట్టిపల్లె వాసులు గర్వంగా చెబుతున్నారు.

## ఇండియా టెస్ట్ క్రికెట్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ను కలిసిన వైఎస్ఆర్సిపి నేత రామాంజనేయరెడ్డి

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



భారతదేశం తరపున టెస్ట్ మ్యాచ్ క్రికెట్ కెప్టెన్ ఆల్ రౌండర్, భారత క్రికెటర్ 360. డిగ్రీస్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ ను మాజీ సర్పంచ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నేత సన్నపురెడ్డి రామాంజనేయరెడ్డి బుధవారం ముంబై ఎయిర్పోర్ట్లో కలిశారు. ఈ సందర్భంగా రామాంజనేయరెడ్డి ఉదయం ప్రతినిధితో మాట్లాడుతూ ముంబైలోని ఎయిర్పోర్టులో భారత స్టార్ క్రికెటర్ ప్రస్తుత ఇంగ్లాండ్ జట్టుతో ఆడుతున్న టెస్ట్ మ్యాచ్లకు కెప్టెన్ గా ఉంటున్న సూర్య కుమార్ యాదవ్ను కలవడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాను నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం వల్లేటి వారి పాలెం మండలం అంకుభూపాలపురం గ్రామం నుండి తాను ముంబై వచ్చానని తెలపగా సూర్య కుమార్ యాదవ్ స్పందించి ఇక్కడ తెలుగువారిని కలవడం చాలా ఆనందదాయకంగా ఉందని సూర్య కుమార్ యాదవ్ పేర్కొన్నట్లు రామాంజనేయరెడ్డి తెలిపారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ముంబైకి ఎందుకు వచ్చావని తనను అడిగి తన యోగక్షేమాలను సూర్య కుమార్ యాదవ్ ప్రశ్నించారని రామాంజనేయులు తెలిపారు. ముంబైలో ముఖ్యమైన పనులు ఉండటం వల్ల తాను వచ్చినట్లు సూర్య కుమార్ యాదవ్ తో చెప్పా నని ఆయన పేర్కొన్నారు భారతదేశ స్టార్ క్రికెటర్ సూర్య కుమార్ యాదవ్ ను కలిసి ఆలింగనం చేసుకోవడం నాకు చాలా ఆనంద దాయకంగా ఉందని ఆయన ఈ సందర్భంగా ఉదయం ప్రతినిధితో ముచ్చటించారు ఇంగ్లండ్తో జరిగే నాలుగో నాలుగో టెస్ట్ మ్యాచ్ విజయవంతంగా భారతదేశం గెలిచి భారతదేశపు ఖ్యాతిని నిలబెడతారని సూర్య కుమార్ యాదవ్ తో తాను చెప్పినట్లు పేర్కొన్నారు స్టార్ క్రికెటర్ సూర్య కుమార్ యాదవ్ ను కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఆరుగురు ముద్దాయిల అరెస్ట్



**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

హత్యాయత్నం కేసులో ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి నాలుగు సెల్ ఫోన్లు ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు కడప డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు కడప చిన్న చౌక్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ ముద్దాయిల వివరాలు తెలిపారు.ముద్దాయిలు తాటిగిరి అనూష, ఈమె వయస్సు 31 సంవత్సరాలు, నిర్మలా కాన్వెంట్ ఎదురుగా, మాసాపేట, కడప పాలెం సుబ్బరాయుడు ఏ సుబ్బన్న, వయస్సు35 సంవత్సరాలు, నిర్మల కాన్వెంట్ ఎదురుగా, మాసాపేట, కడప నగరం,సోమ ప్రశాంత్, ఇతని వయస్సు 25 సంవత్సరాలు, నరస రామయ్యగారిపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.సిగమల నవీన్ ఏ సింగనమల నవీన్, ఇతని వయస్సు: 25 సంవత్సరాలు, నరస రామయ్యగారిపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.సిబ్యాల సుబ్బరాయుడు, ఇతని వయస్సు: 34 సంవత్సరాలు, నరస రామయ్యగారిపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.తాటిగిరి నిర్మల, ఈమె వయస్సు49 సంవత్సరాలు, నిర్మల కాన్వెంట్ ఎదురుగా, మాసాపేట, కడప నగరం.

ముద్దాయిల వద్ద నుండి ఒక కత్తి, మోటార్ సైకిల్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వివరాల్లోకెళితే కడప పట్టణం, గంజికుంట కాలనీ నందు గత నెల అనగా 25.06.2025 తేదీన రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో గొంటుముక్కల వెంకటసుబ్బయ్య అనే వ్యక్తిని చంపాలనే ఉద్దేశంతో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అతని ఇంటిలోనికి ప్రవేశించి కత్తితో పొడిచి, అడ్డు వచ్చిన తన కుమారుడు రెన్నీసుజల్ ని కూడా కత్తితో గాయపరిచిన విషయమై చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆయనకు కడప జిల్లా ఎస్పీ శ్రీఇ.జి. అశోక్ కుమార్, గారి సూచనల మేరకు కడప డిఎస్పీ శ్రీ వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఓబులేసు, సబ్ ఇన్స్పెక్టర్ రాజరాజేశ్వర్ రెడ్డి మరియు సిబ్బందితోటి ఒక స్పెషల్ టీం ఏర్పాటు చేసి, ఈ నేరానికి పాల్పడిన ముద్దాయిలను మరియు దీని వెనుక కుట్ర దారులను సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా మరియు మొబైల్ కాల్ డేటా ఆధారంగా గుర్తించి ఈరోజు అనగా 22.07.2025 తేదీన అరెస్ట్ చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు.

హత్య ప్రయత్నంనకు గల ముఖ్య ఉద్దేశం ఏమంటే

ముద్దాయి అయిన అనూష మరియు తన తల్లి నిర్మలమ్మకు తన అక్క జెనీఫాతో మరియు ఆమె సహజీవనం చేస్తున్న గొంటుముక్కల వెంకటసుబ్బయ్యలతో ఉన్న కుటుంబ మనస్పర్ధలు కారణంగా, గాయపడిన గొంటుముక్కల వెంకటసుబ్బయ్య ప్రవర్తన సరిగా లేనందున అతని భార్య అయిన జెనీఫా నుండి తన భర్తను విడదీయాలనే ఉద్దేశంతో జెనీఫా చెల్లెలు అనూష మరియు తల్లి నిర్మలమ్మలు ఎన్నిసార్లు చెప్పినా కూడా జెనీఫా వినకుండా అతనే కావాలని పట్టుబడుతున్నందున, అతని ఎలాగైనా అంతమొందించి వారిద్దరిని విడదీయాలనే ఉద్దేశంతో ఇతర ముద్దాయిలతో కలిసి కుట్రపన్ని ఈ ఘటనకు పాల్పడడం జరిగిందని డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, జులై 23 :**



సత్తెనపల్లి పట్టణం మెయిన్ రోడ్డు నందు గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను ఈ నెల 25వ తారీకు సాయంత్రం మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంగా గెస్ట్ హౌస్ ను సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పరిశీలించారు.

ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆత్మవిశ్వాసానికి,పట్టుదలకు ప్రతీక సింగిరెడ్డి.తారకమ్మ

**ఉదయం న్యూస్ వనపర్తి**



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి.తారకమ్మ వర్ధంతి సందర్భంగా

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన వ్యవసాయ క్షేత్రములో వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టుదలకు,ఆత్మవిశ్వాసానికి మారు పేరు తారకమ్మ అని కుటుంబ విలువలు కాపాడుతూ తమ బిడ్డలను ప్రయోజకులను చేసి సమాజసేవకు ఉపక్రమించిన వీరవనిత తారకమ్మ అని దశాబ్దాల కల తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన మాహా నాయకుడు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాతృమూర్తిగా వారు చరిత్రలో నిలిచిపోతారని బి.ఆర్.ఎస్ శ్రేణులు కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస. రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి మాజీ కౌన్సిలర్స్,నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి డబ్బు సంపాదించిన ఏకైక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ...

**ప్రొద్దుటూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి సంపాదించిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రొద్దుటూరు నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు . బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో శాశ్వతంగా ప్రజల చేత సమాధి కట్టబడిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతున్న నీతి వ్యాఖ్యలు చూస్తే సత్య హరిచంద్రుని వారసుడు వచ్చి నిజాలు చెప్పినట్టు ఉందిని ఆయన పేర్కొన్నారు.ఆయన అంతకు ఆయన అలా ఊహించుకొని అబద్ధాలు చెబుతున్నాడని ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు గతంలో మా ఇంటి పైకి మీ కౌన్సిలర్లను, మీ పార్టీ నాయకులను పంపించి,మా మీద దాడి చేయించి, నీవు వేయించుకున్న కొందరు పోలీసు అధికారులు కూడా అక్కడ ఉండగా , నా మీద 307 కేసు పెట్టించి జైలుకు పంపించావు కదా, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అని ప్రశ్నించారు..

# వేధింపులు బెదిరింపులు బ్లాక్ మెయిలింగ్ లు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

శిరివెళ్ల : మండల సర్వేయర్ చిన్న మల్లయ్య దృష్టికి సిరివెళ్ల మండలం నుండి గత కొన్ని రోజులుగా తన పరిధిలో పరిష్కారం కానీ సివిల్ సమస్యలను తీసుకువస్తూ వేధింపులకు బెదిరింపులకు బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సిరివెళ్ల మండల కేంద్రంతో పాటు సమీప గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా కోర్టు పరిధిలో ఉన్నటువంటివి బలమైన తకరారులో ఉన్నటువంటి తీసుకురావడం సర్వే రిపోర్ట్ లిఖితపూర్వకంగా ఇవ్వమని బెదిరించడం జరుగుతున్నట్లు తెలిసింది. పలుమార్లు నోటీసులు జారీ చేసి సచివాలయ సర్వేయర్ల ఆధ్వర్యంలో మండల సర్వేయర్ కొలతలు వేస్తున్నప్పటికీ సర్వే కొలతలు పూర్తి అయిన తరువాత సంతకాలు పెట్టకుండా తిరిగి సర్వే కొలతలు వేయాలని ఉన్నతాధికారులకు అర్జీలు పెట్టడం పరిపాటిగా మారింది. ఇరువురు స్థల యజమానులు సచివాలయ సర్వేయర్లు తలారులు తదితర సిబ్బంది ద్వారా కొలతలు పూర్తి అయిన తరువాత సంతకాలు పెట్టకపోవడం పట్ల ఉద్దేశం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఒక స్థల యజమానినీ తానేనంటూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలుమార్లు సర్వే కొలతలకు అర్జీ ఇవ్వడం అర్జీని ఆధారంగా చేసుకొని నోటీసులు జారీ చేయడం కొలతలు వేయడం చివరకు సంబంధిత వ్యక్తి కొలతలు పూర్తి అయ్యాక సర్వేకుహాజరైనట్లుసంతకాలు పెట్టకుండా వెళ్లిపోవడం తిరిగి ఫిర్యాదు చేయడం పరిపాటిగా మారింది.

అయితే చివరి మూడవ నోటీసుకు ఏకంగా మండల సర్వేయర్ సచివాలయ సర్వే సిబ్బంది తలారులనే హద్దురాళ్ళు వేయమని బెదిరింపులకు వేధింపులకు పాల్పడిన సంఘటనను కొందరు రైతులు లిఖితపూర్వకంగా ప్రస్తుత తాసిల్దార్ విజయ కి సైతం ఫిర్యాదు చేశామన్నారు.. నీతికి నిజాయితీకి మారుపేరుగా ఖచ్చితమైన సర్వే కొలతలతో వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకు వెళుతున్న మండల సర్వేయర్ చిన్న మల్లయ్య పై కొందరు నిరాధారమైనటువంటి ఆరోపణలు చేస్తూ ఆయనను మానసికంగా వేధిస్తున్నారనీ తెలిసింది ఒక ఎస్సీ అధికారి అయినందున ఆ సర్వే అధికారికి ఏ మాత్రం విలువ ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలను సిరివెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసే యువచనలో మండల తాసిల్దార్ చిన్న మల్లయ్య ఉన్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములకు, కోర్టు పరిధిలో ఉన్న భూములకు, సమస్యాత్మక భూములకు సర్వే ఎంజాయ్మెంట్ రిపోర్ట్ కావాలంటూ మండల సర్వేయర్ చిన్న మల్లయ్య కు తీవ్ర వేధింపులు బ్లాక్ మెయిలింగ్ లు బెదిరింపులు ఎదురవుతున్నట్లు అనేక సంఘటనలు ఆధారాలుగా ఎవిడెన్స్ గా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఒక మండల స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోకుండా సర్వే ఎందుకు పూర్తి కాలేదు

అనడం, సర్వే రిపోర్టు పలానా వ్యక్తికి ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యాత్మక భూములకు సర్వే రిపోర్ట్ ఇస్తే ఉద్యోగరీత్యా న్యాయస్థానం రీత్యా విధి నిర్వహణలో ఆటంకాలు లీగల్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ మండల స్థాయి అధికారికి తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు ఏది ఏమైనా నీతి నిజాయితీ గల మండల సర్వేయర్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం ఒక ఎస్సి సామాజిక వర్గ ఉద్యోగిని అవమానించడమే అని వారిపై త్వరలో కేసు నమోదుకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం..

# ఎంపీటీసీ పదవికి మోహన్ రెడ్డి సతీమణి రాజీనామా

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ప్రభాకర్ రాజు అమ్మ. జయమ్మ కొద్దీ రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందడంతో ఈరోజు అక్కడికి వెళ్ళి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించే కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...అనంతరం తాజాగా గుంప్రమాన్ దీన్నే గ్రామానికి చెందిన ఎంపీటీసీ పదవికి మోహన్ రెడ్డి సతీమణి రాజీనామా చేశారని వార్తల్లో రావడం జరిగింది...దీనికి స్పందించిన మోహన్ రెడ్డి కొన్ని ఫ్యామిలీ అనివార్య కారణాలవల్ల ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయడం జరిగిందని భూమా కుటుంబాన్ని ఎప్పటికీ విడి వెళ్లిపోయేదే లేదని. ఆపోజిట్ పార్టీ వాళ్లు కావాలనే దీన్ని రాజకీయం చేస్తున్నారని బ్రతికి ఉన్నంతవరకు భూమా కుటుంబంతోనే కొనసాగుతానని తెలిపిన మోహన్ రెడ్డి....ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ మోహన్ రెడ్డి అన్న మా కుటుంబ సభ్యుడిని ఎప్పటికీ ఆయన మా వెంటే ఉంటాడని సాక్షి పేపర్లో ఆరోజు ఏవో రాశారు మరి ఈరోజు మోహన్ రెడ్డి అన్న మాతో కలిసి ఉన్నాడు ఈ న్యూస్ కూడా రాస్తారా అనవసర వార్తలు రాయొద్దని ప్రజలకు పనికొచ్చే వార్తలు రాయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...రైతులకు నీరు అందకపోతే ఎంతో కష్టపడి నీటిని అందించామని వైసీపీ నాయకుడు ఈరోజు కూడా రైతుల పక్షాన లేరని ప్రతిపక్షంలో కూడా రైతుల కోసం పోరాడని అధికారం వచ్చాక కూడా మేమే రైతుల వెంట ఉన్నామని వైసీపీ నాయకులను హెచ్చరించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....వచ్చే రోజుల్లో ఆళ్లగడ్డను ఇంకా అభివృద్ధి బాటలో నడుపుతూ చంద్రబాబు నాయుడు గారితో శభాష్ అనిపించుకుండేలాగా చేసి చూపిస్తానని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# సూపర్ సెక్స్ పథకాలు అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నారు




**మంత్రి అచ్చె నాయుడు పై మండిపడ్డారు. కడపలో మాజీ డిప్యూటీ సీఎం పీఏసీ సభ్యులు ఎస్.బి.అంజాద్ భాష కామెంట్....**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

ఎన్నికలకు ముందు అలివి కానీ హామీలను ఇచ్చి ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీరును ఎండగట్టారు మాజీ డిప్యూటీ సీఎం పీఏసీ సభ్యులు అంజాద్ భాష.బుధవారం కడపలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.పథకాలు అమలు చేయలేము అని నేరుగా మంత్రులతో చంద్రబాబు మాట్లాడిస్తున్నారన్నారు..సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక రాష్ట్రాన్ని అమ్మాలి అంటూ కొత్త నాటకాలు ఆడుతున్నారన్నారు..స్త్రీ నిధి పథకం అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలి అని మంత్రి అచ్చెన్నాయుడు అనడం విడ్డూరమన్నారు.యువగళం పాదయాత్ర లో లోకేష్ ,బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ అంటూ ప్రచారం నిర్వహించారన్నారు.ఎన్నో పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచి గాలికి వదిలేశారన్నారు. అప్పుల సామ్రాట్ అని చంద్రబాబు కు దేశంలో బిరుదు ఇవ్వచ్చన్నారు.రైతులకు సకాలంలో ఎరువులు అందక, పట్టుబడి సహాయం అందక, రుణాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.పథకాల అమలు పై దృష్టి లేదు కానీ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్ర టికెట్ పెంచే దానిపై ధ్యాస ఉందన్నారు.ఎమ్మెల్యే మాధవి రెడ్డి పై మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష ఘాటు వ్యాఖ్యలు..ఎమ్మెల్యే మాధవి రెడ్డి అండదండలతోనే తిరుమలేశ్ అవినీతి అరాచకాలకు పాల్పడ్డాడన్నారు.ఎమ్మెల్యే దగ్గర అవినీతి చేసే వాళ్ళు,వసూలు రాజాలు, భూ కబ్జా దారులు తప్ప నేతలు ఎవరు లేరన్నారు..తిరుమలేశ్ అరాచకాలు చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు.ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి పేరు చెప్పుకుని అవినీతికి పాల్పడ్డాడన్నారు.ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి తక్కువేం కాకుండా ఇతను కూడా పెద్ద స్థాయిలో దందాలు వసూళ్లకు పాల్పడ్డాడన్నారు..తిరుమలేశ్ అవినీతిపై విచారణ జరిపించాలన్నారు.అతని అవినీతిని బయట పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మొహమ్మద్ షఫి,అజ్మతుల్లా ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్. ఇలియాజ్, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ జమీల్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచుపాటి బాబు, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు అబ్దుల్లా, ఫరూఖ్ తదితరులు ఉన్నారు.

# దేవుడి పేరు చెప్పగానే క్యూ కట్టిన జనాలు..

విశాఖపట్నం: బీచ్ రోడ్డులో అయోధ్య రామాలయం సెట్ వేసి దర్శనాలు, కళ్యాణాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న నిర్వాహకులను పోలీసులు అరెస్ట్ చేశారు. భద్రాచలం దేవస్థానం పేరుతో కళ్యాణోత్సవం టికెట్లు అమ్మడంపై ఫిర్యాదు రావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. టికెట్ ధరలు, ట్రాఫిక్ సమస్యలు, భక్తుల రద్దీతో ఈ సెట్ వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖపట్నంలో భక్తి పేరుతో కొత్త వ్యాపారం మొదలు పెట్టారు.. ఏకంగా అయోధ్య రామాలయం సెట్ రూపంలో కొత్త దందాను ఎంచుకున్నారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులో అయోధ్య రామాలయం సెట్ వేసి మరీ దర్శనాలు, కళ్యాణాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు. కొద్దిరోజులుగా ఈ దందా నడస్తుండగా.. తాజాగా పోలీసులు రంగంలోకి దిగి నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. మే నెలలో.. విశాఖపట్నం బీచ్ రోడ్డులో పార్క్ హెూటల్ పక్కన ఖాళీ స్థలంలో ఈ అయోధ్య రామాలయం సెట్ వేశారు.

# నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి**

**సి , డి వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం**

**తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి ఇవ్వాలి**

**పశువులను రహదారులపైకి వదిలితే చర్యలు**

**24/7 సేవలు అందించేందుకు ప్రత్యేక బృందం**

**అర్హులందరు ఇళ్ళకు దరఖాస్తు చేసుకోవాలి**

**కర్నూలు ఉదయం న్యూస్**



నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తమ సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు.

**మెరుగైన పారిశుద్ధ్యానికి ప్రజల సహకారం కీలకం**

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు నగర ప్రజలు సహకరించి, ఇకపై తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి కార్పొరేషన్ సిబ్బందికి అందించాలని కమిషనర్ కోరారు. బహిరంగ ప్రదేశాల్లో, డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయొద్దని సూచించారు. సాలిడ్ వేస్టేజ్ మేనేజ్మెంట్‌ను సమర్థవంతంగా అమలు నిర్వహించగలిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తమ సిబ్బంది ఎంతలా కష్టపడుతున్నప్పటికి, ఆశించిన స్థాయిలో ప్రజల సహకారం లేకపోవడంతో కార్మికుల కష్టం వృథా అవుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ సహకారం అందిస్తే మార్పు సుస్పష్టంగా కనబడుతుందన్నారు.

**సి , డి వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం**

భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. ఆగస్టు 1 నుండి ప్రత్యేక నెంబర్ పెట్టి, వాటి ద్వారా నగర పరిధిలో సి , డి వేస్టేజ్ సేకరించి, జొహరపురం డంపింగ్ యార్డ్ వద్దనున్న సి , డి వేస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లకు తరలిస్తామని చెప్పారు. తద్వారా రీసైక్లింగ్ ప్రక్రియ చేపట్టి పునర్వినియోగానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ట్రాక్టర్‌కు రూ.500, టిప్పర్‌కు రూ.1000 చొప్పున రవాణా రుసుము మాత్రమే ప్రజలు చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఫలితంగా నగరంలో నిర్మాణపు వ్యర్థాలను లేకుండా చూడవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

**పశువులను రహదారులపై వదిలితే చర్యలు**

నగర రహదారులపై పశువులను ఇకపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. రహదారులపై సంచరించే పశువులను ఆధీనంలోకి తీసుకొని, మూడు రోజుల్లోపు వచ్చిన యజమానులకు జరిమానా విధించి పశువులను అప్పగిస్తామని పేర్కొన్నారు. మూడు రోజుల్లోపు పశువులను తీసుకెళ్లని పక్షంలో వాటిని గోశాలకు తరలిస్తామన్నారు. వీధి శునకాల బెడద నివారణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను రోజువారీ సామర్థ్య సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**ప్రజలకు 24/7 కార్పొరేషన్ సేవల**

నగర ప్రజలకు 24 గంటలపాటు సేవలు అందించేందుకు సిబ్బందితో ప్రత్యేక బృందం, ఒక టోల్ ఫ్రీను త్వరలో ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. వాటిని ద్వారా తాగునీటి సమస్య, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ఇతరత్రా సేవలను సులువుగా పొందవచ్చని సూచించారు.

**పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్**

నగరాభివృద్ధికి పన్నులు పెంచకుండా ప్రభుత్వాలు ఎంతగానో సహకరిస్తున్నాయని, ఆర్థికంగా బలంగా ఉంటేనే మౌలిక సదుపాయాల కల్పన, నగరాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పన్నులను కూడా కొంతమంది చెల్లించకపోవడం సమంజసం కాదని కమిషనర్ అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్‌కు ప్రధాన ఆదాయం పన్నులే అని, ఏటా రూ.100 కోట్ల ఆదాయం నగరపాలకకు రావాల్సి ఉంటుందన్నారు. అయితే కొంతమంది పన్నుల చెల్లింపునకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తుందని, వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పన్ను వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, వారికి పన్నుదారులు సహకరించి సత్వరమే తమ ఆస్తి, కొళాయి, ట్రేడ్, వినోద పన్ను బకాయిలను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట**

నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, వీధి దీపాలు, గుంతలు పూడ్చటం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు. నగరంలో తొలుత 9 పార్కులను ఎంపిక చేశామని, వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. వర్షపునీరు నిలవకుండా డ్రైనేజీ కాలువలు, రహదారులను పునః పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నగరానికి 60 ఎంఎల్‌డిల మురుగునీటి శుద్ధి కేంద్రాలు అవసరమని, 58 ఎంఎల్‌డి ఎస్టీపిల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని, ఇంకా అవసరమైన 2 ఎంఎల్‌డిల ఎస్టిపికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అర్హులందరికీ ఇళ్ళులకు దరఖాస్తు చేసుకోవాలి**

నగరంలో ఇళ్ళులు లేని పేదలు గృహాల కోసం తమ స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

2 సెంట్ల స్థలంతో పాటు నిర్మాణానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, టిడ్కో నందు ఖాళీ గృహాలను సైతం కేటాయిస్తామని తెలిపారు. అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు**

నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో వీధి వ్యాపారుల కోసం జోన్లను ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఇకపై వీధి వ్యాపారులు ఎక్కడబడితే అక్కడ వ్యాపారం చేసుకోకుండా, ఆమోదయోగ్యం ఉన్న ప్రదేశాల్లో వ్యాపారం చేసుకునేందుకు వీలు కల్పిస్తామన్నారు. ఎవరీ జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నామని, వీధి వ్యాపారులంతా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి కోరారు.

**సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించాల్సిందే..**

కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు అందించాల్సినని, అందులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో స్థాయిలో ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలి

**కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయండి**

**బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 23ఉదయం న్యూస్**

:రైతులకు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..యూరియా అమ్మకాల్లో కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..బుధవారం యూరియా పంపిణీ, స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్, తాగునీరు అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్ లతో, ఎంపిడిఓలు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ పై ప్రతి షాప్ ను తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. యూరియా ఎంత స్టాక్ వచ్చింది, రికార్డు పరంగా రైతులకే చేరిందా లేక డైవర్షన్ ఏమైనా ఉందా అని ప్రతి షాపు వెరిపై చేసి నివేదిక పంపాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.. ఈ అంశం గురించి ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు కూడా నివేదికలు తెప్పించుకొని స్క్రూటినీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు....ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని, కౌతాళం మండల వ్యవసాయ శాఖ అధికారులతో ఆయా ప్రాంతాల్లో యూరియా పంపిణీ గురించి ఆరా తీశారు.ప్రతి రైతు సేవా కేంద్రం లో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత జూలై 31 వ తేదీ నాటికి పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..దత్తత కుటుంబాల దత్తత ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు..సామర్థ్యం కలిగిన వివిధ వర్గాల భాగస్వామ్యంతో దత్తత ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను, ఎంపిడిఓ లను ఆదేశించారు.......త్రాగునీటికి సంబంధించి పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్నాయన్నారు.. ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉంటే రవాణా ఏర్పాటు చేయమని చెప్పడం జరిగిందని, అయినప్పటికీ ఇలాంటి సమస్యలు రావడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పంచాయితీ లేదా మండల నిధుల నుండి చేయించుకోవాలన్నారు... తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామంలో, హాలహర్వి మండలంలోని చింతకుంట గ్రామంలో 20 రోజులకు ఒకసారి త్రాగునీరు, నెట్రవట్టి గ్రామంలో నీరు రంగు మారిందని ప్రతికూల వార్తలు వచ్చాయని, సంబంధిత అధికారులను వివరణ కోరారు..ఆయా ప్రాంతాల్లో నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందని అధికారులు వివరణ ఇచ్చారు..ప్రతికూల వార్తలకు వెంటనే రిజాయిండర్ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే వెంటనే అక్కడికి వెళ్ళి,పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, జిల్లా పరిషత్ సీఈఓ, డిపిఓ,

ఎంపిడిఓ లను ఆదేశించారు.... త్రాగునీటి సమస్యలపై వారానికి ఒకరోజు సమీక్షలు నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.

.. పైప్ లైన్ ఏమైనా డ్యామేజ్ అయి ఉంటే వెంటనే చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. గత ఏడాది లాగానే ఈ ఏడాది కూడా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 చెరువులను కూడా మార్చి వరకు నీటితో నిండి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అలాగే కార్పొరేషన్, మున్సిపాల్టీ లలో కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, , కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# ఆ పథకాన్ని అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాలి..

ఏపీ: మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన పథకం అమలుపై స్పందిస్తూ.. మహిళలకు నెలకు రూ.1500 ఆర్థిక సహాయం అందించే ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక్కటే మిగిలి ఉందని, దీనిపై చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.



ఆంధ్రప్రదేశ్‌లో ఆ పథకాన్ని అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాలి అంటూ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం గుర్రంపాలెంతో పాటుగా విజయనగరం జిల్లా కొత్తవలస మండలం మంగళపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. అచ్చెన్నాయుడు స్వయంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అయితే మంగళ పాలెంలో నిర్వహించిన బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ కింద ఇచ్చిన హామీలలో అన్నీ అమలు చేశామన్నారు. కానీ ఒక్క పథకం మాత్రం మిగిలిపోతుందని.. అది ఆడవాళ్లకు నెలకు రూ.1500 ఆడబిడ్డ నిధి పథకం అన్నారు.. అది చెయ్యాలంటే ఆంధ్రాను అమ్మాలని.. దీనిపై ఇంకా ఆలోచన చేస్తున్నామన్నారు. అంటే ఈ పథకం అమలు చేయడానికి అంత డబ్బు అవసరం ఉంటుందన్నారు. అందుకే ఈ ఫథకాన్ని ఏమి చేయాలి, ఎలా ఆ పథకం అమలు చేయాలి అని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. అయితే మంత్రి మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. సూర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రకటించిన ఈ పథకం గురించి అచ్చెన్నాయుడు ఇలా మాట్లాడటం చర్చనీయాశంమైంది. మరి ఈ అంశంపై ముఖ్య మంత్రి ఎలా స్పందిస్తారన్నది చూడాలి. 2024 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదని ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే.. వారి చెంప పగలగొట్టాలని అదే సభలో మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సీఎంగా జగన్ వంటి వ్యక్తి మళ్లీ రాకుండా చూడాలని.. జగన్‌లాంటి భూతాన్ని 100 అడుగులు గొయ్యితీసి కప్పేయాలి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భూతం మళ్లీ వస్తే ప్రజలు నష్టపోతారని.. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందిస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వానికి మద్దతివ్వాలని కోరారు.. ఒకవేళ ఎవరైనా తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో సంచలనంగా మారిన మద్యం కుంభ కోణంలో బిగ్‌బాస్ ఎవరో ప్రజలకు తెలుసన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. తాడేపల్లి ప్యాలెస్ దొంగల ముఠా నాయకుడి గుట్టును సిట్ రట్టు చేసిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకొచ్చిన వైఎస్సా ర్‌సీపీ.. గత ఐదేళ్లలో విధ్వంసం సృష్టించిందని విమర్శి ంచారు. రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలను భయ పెట్టి పారిపోయేలా చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో దెబ్బతిన్న వ్యవస్థలను, కుదేలైన ఆర్థిక స్థితిని తిరిగి గాడిలో పెడుతున్నారన్నారు. ఏపీ ప్రజలు వైకుంఠపాళి ఆడకుండా మంచి చేసే ప్రభుత్వానికి మద్దతివ్వాలని కోరారు. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు.

# నా సినిమాలకి పెద్దగా బిజినెస్ జరగదు..



'హరిహర వీరమల్లు' ప్రెస్‌మీట్‌లో ఏఎం రత్నం గురించి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ భావోద్వేగానికి గురయ్యారు. ఏఎం రత్నం లాంటి నిర్మాతల్ని కాపాడుకోవాలని.. ఆయన చేసిన సేవలకు గాను ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవికి ప్రతిపాదించానని తెలిపారు. హీరోయిన్ నిధి అగర్వాల్‌ని చూస్తుంటే తనకు సిగ్గేస్తోందని.. ఆ అమ్మాయి ఒంటరిగా ప్రమోషన్లు చేస్తూ సినిమా కోసం ఎంతో కష్టపడుతోందన్నారు. ఇంత మంచి సినిమాని అనాథలా వదిలేయకూడదన్న భావనతోనే తాను కూడా మీడియా ముందుకొచ్చానన్నారు.

చిన్న మేకప్ మెన్ స్థాయి నుంచి స్టార్ హీరోలతో సినిమాలు నిర్మించే స్థాయికి ఎదిగిన ఏఎం రత్నం లాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి చాలా అవసరమని.. అలాంటి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ' హరిహర వీరమల్లు ' సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపించారు. అంతేకాదు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవికి ఆయన్ని ప్రతిపాదించినట్లు చెప్పారు.

'సినీ ఇండస్ట్రీలో నిర్మాతలు కనుమరుగవుతున్న ఇలాంటి తరుణంలో ఏఎం రత్నం లాంటి నిర్మాత కోసం మీడియా ముందుకు రావాలనిపించింది. రాష్ట్రాన్ని గాలికొదిలేసి సినిమాలు చేసుకుంటున్నాడని ప్రత్యర్థులు నన్ను తిడుతున్నా పట్టించుకో కుండా ఆయన కోసం ఇక్కడికి వచ్చాను. ఎందుకంటే సినిమా నాకు అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణంతో సమానం. నేను దేశవ్యాప్తంగా చాలామందికి తెలుసేమో గానీ చాలామంది హీరోలతో పోల్చుకుంటే నేను చాలా తక్కువ. నా మార్కెట్ కూడా తక్కువే. వాళ్లకి జరిగినట్లుగా నా సినిమాలకి బిజినెస్ జరగదు. వాళ్లకి వచ్చినట్లుగా నాకు కలెక్షన్లు రావు. నేను ఎప్పుడూ సమాజం మీద, పాలిటిక్స్ మీద ఫోకస్ పెట్టాను గానీ.. సినిమాల మీద పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. సినిమా ఇండస్ట్రీలో నాలాంటి హీరోలు ఎంతోమంది ఉన్నారు. వాళ్లలో నేను ఒక్కడి అంతే. సంవత్సరంలో నా సినిమా ఒక్క గురువారమో, శుక్రవారమో రిలీజ్ అవుతుంది. ఇది అందరి పరిశ్రమ.. అందరూ రావాలి అని కోరుకునేవాడిని. అందుకే రత్నం లాంటి నిర్మాతని కాపాడుకోవాలనుకుని ఈ సినిమాని నా భుజాల మీదికి తీసుకున్నా'

'హరిహర వీరమల్లు' కోసం యూనిట్ అంతా కొద్దిరోజులుగా నిద్ర మానుకుని మరీ కష్టపడుతున్నారు. హీరోయిన్ నిధి అగర్వాల్‌ని చూస్తే నాకు బాధతో పాటు సిగ్గనిపించింది. తన కెరీర్ చూసుకోవాల్సిన అమ్మాయి పాపం ఈ సినిమా ప్రమోషన్ల కోసం ఎంతో కష్టపడుతోంది. అందుకే ఈ సినిమా కోసం నేను కూడా ఉన్నానని చెప్పడానికే ఈరోజు బయటికి వచ్చా. కోట్లాది మంది ప్రజలకు అండగా ఉండేవాడిని, దేశంలోని సమస్యలపై స్పందించేవాడిని.. అలాంటిది నా సినిమాని అలా ఎలా వదిలేస్తాను. ఈ సినిమాని అనాథలా వదిలేయలేదు.. నేనున్నా అని చెప్పడానికి ఇక్కడికి వచ్చా'

' ఒక మేకప్‌మెన్ స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి ఈరోజు అగ్ర నిర్మాతగా ఎదిగిన ఏఎం రత్నం గారు అందరికీ ఆదర్శం. ఆయన ఎంత ఎదిగినా మౌనంగానే ఉంటారు. ఆ మౌనం ఒక్కోసారి నన్ను అసహనానికి గురిచేస్తుంటుంది. ముఖ్యంగా 'హరిహర వీరమల్లు' చిత్రం కోసం ఆయన పడిన కష్టం చూసి నేను చలించిపోయాను. మళ్లీ ఆయనతో మళ్లీ సినిమాలు చేస్తానో లేదో గానీ ఆయన చేసిన సేవలకు గాను ఒక్కటి మాత్రం చేయాలని నిర్ణయించుకున్నా. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కి ఛైర్మన్‌గా ఏఎం రత్నం గారిని ప్రతిపాదించాను. ఆయన నా సినిమా నిర్మాతని కాదు.. చాలామంది హీరోలతో సినిమాలు తీశారు. సినిమాల కోసం ఆయన పడే కష్టాన్ని చూసి ఆ పదవికి అర్హుడని అనిపించింది. అయితే అది జరుగుతుందో లేదో చెప్పలేను. ఎందుకంటే అన్నీ పనులు నా చేతిలో ఉండవు. సినీ ఇండస్ట్రీకి సంబంధించి టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ లాంటి పదాలు వాడటం నాకు ఇష్టం లేదు. హాలీవుడ్ నుంచి ఇలాంటి పదాలు కాదు.. వాళ్లకున్న ప్రొఫెషనలిజం, కమిట్‌మెంట్ నేర్చుకోవాలి, ప్రొడక్షన్ డిజైనింగ్ ఎబిలిటీని తీసుకురాగలగాలి' అన్నారు పవన్ కళ్యాణ్.

# ఈడీ నోటీసులు



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ వేగవంతం చేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి వంటి పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముమ్మరం చేసింది. బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేసిన పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా పేర్కొనబడిన విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, మంచులక్ష్మికి నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారంలో విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో రానా దగ్గుబాటిని జూలై 23న, ప్రకాష్ రాజ్ ని జూలై 30న ఈడీ అధికారులు విచారించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయ్ దేవరకొండ ఆగస్టు 6న, మంచు లక్ష్మి ఆగస్టు 13న విచారణకు హాజరవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్స్ కు సంబంధించి సినీ ప్రముఖులను ఈడీ విచారించనుంది.



# హాలీవుడ్ హీరోలా చరణ్..

రామ్‌చరణ్ తన తాజా చిత్రం 'పెద్ది' కోసం బాడీ లాంగ్వేజ్, ఫిజిక్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా ట్రైనింగ్ సమయంలో తీసిన ఫోటోను చెర్రీ షేర్ చేస్తూ, %Changeover for @peddi-movie begins%!! అంటూ క్యాప్షన్ ఇచ్చారు. గుబురు గడ్డం, రఫ్ హెయిర్‌స్టైల్, సిక్స్ ప్యాక్‌తో చరణ్ లుక్‌ను చూసిన ఫ్యాన్స్ తెగ పొగడ్తలతో రెచ్చిపోతున్నారు. "మాకు కావాల్సింది ఇదే", "ఊర మాస్ లుక్", "బాక్సాఫీస్ బద్దలవుతుంది" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. చెర్రీ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ సినిమా విడుదల కానుంది.

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం ' పెద్ది ' మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. పీరియాడికల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి సుకుమార్ శిష్యుడు సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'గేమ్ ఛేంజర్' లాంటి డిజాస్టర్ తర్వాత చరణ్ నటిస్తోన్న చిత్రం కావడంతో మెగా ఫ్యాన్స్ దీనిపై చాలా ఆశలే పెట్టుకున్నారు. ఇందులో చెర్రీ రగ్గడ్ లుక్‌లో పక్కా మాస్ అవతార్‌లో కనిపిస్తుండటం ఆకట్టుకుంటోంది. ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌లో సినిమాలో అంచనాల్ని భారీగా పెంచేశాయి. ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో చెర్రీ కొట్టే ఐకానిక్ షాట్ తెగ వైరల్ అయింది. ఇప్పటికే పలు షెడ్యూళ్లు షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం శరవేగంగా తెరకెక్కుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ తెరకెక్కించినట్లు టాక్. దీనికోసం చరణ్ డూప్ లేకుండా నటించాడని ప్రచారం జరిగింది. ఈ సీన్ సినిమాకే హైలెట్‌గా ఉండేలా బుచ్చిబాబు ప్లాన్ చేశాడట. ఇలా 'పెద్ది' గురించి వచ్చే ప్రతి అప్‌డేట్ ఫ్యాన్స్‌ని ఖుషీ చేస్తోంది.

ఆ ఫిక్‌లో చెర్రీ గుబురు గడ్డం, రఫ్ హెయిర్‌స్టైల్, సిక్స్ ప్యాక్ బాడీతో హాలీవుడ్ హీరోలా కనిపిస్తున్నారు. ఈ ఫోటో చూసిన మెగా ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతు న్నారు. మాకు కావాల్సింది ఇది కదా అన్నా అంటూ కామెంట్లతో రెచ్చిపోతున్నారు. బాక్సాఫీస్ బద్దలంతే, ఊర మాస్ లుక్.. అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మొత్తానికి చరణ్ షేర్ చేసిన ఈ ఫోటో సినిమాపై అంచనాలను ఇంకా పెంచేసింది. ఈ సినిమా రామ్‌చరణ్ పుట్టినరోజు కానుకగా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

### పెద్ది ఫస్ట్ షాట్.. అదిరిన రామ్ చరణ్ యాస

'పెద్ది' తర్వాత పవన్ కళ్యాణ్ సుకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటించనున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్టు అయిందో తెలిసిందే. దీంతో తాజా చిత్రం ఇంకా సెట్స్ మీదికి వెళ్లకుండానే అంచనాలు పెరిగిపోయాయి. ఈ రెండు చిత్రాల తర్వాత చరణ్ వరుస ప్రాజెక్టులు లైన్లో పెట్టే పనిలో ఉన్నారట. అందుకే అనేక కథలు వింటున్నారని, నచ్చిన వాటిని మార్క్ చేసుకుని మళ్లీ కలుద్దామని దర్శకులకు చెబుతున్నారట. ఆయన స్పీడ్ చూస్తుంటే 'పెద్ది' రిలీజ్ టైమ్‌కి కనీసం అరడజన సినిమాలైనా లైన్లో పెట్టేలా ఉన్నారని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. సినిమాల విషయంలో చెర్రీ స్పీడ్ పెంచాడని తెలియడంతో ఆయన ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. ఇకపై తమ హీరో నుంచి ఏడాదికి కనీసం రెండు సినిమాలైనా వస్తాయని అంటున్నారు.

# 3 ఏళ్ల హార్డ్ వర్క్.. 250 రోజులు షూటింగ్..

కన్నడ హీరో రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కాంతార: చాప్టర్-1'. 2022లో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచిన 'కాంతార' చిత్రానికి ప్రీక్వెల్ ఇది. హెూంబలే ఫిల్మ్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. తాజాగా షూటింగ్ కంప్లీట్ అయిందనే విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం మేకింగ్ వీడియోని రిలీజ్ చేశారు. కాంతార వరల్డ్ ను ఎలా క్రియేట్ చేశారనేది ఈ వీడియోలో చూపించారు. మూడేళ్లు కష్టపడి, 250 రోజులు షూటింగ్ చేసి ఈ సినిమాని రూపొందించినట్లు తెలిపారు. ఇది కేవలం ఒక సినిమా కాదని, ఇదొక పవర్ అని పేర్కొన్నారు. అక్టోబర్ 2వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి క్లారిటీ ఇచ్చారు.



# వీరమల్లుకు పోటీగా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, అదే సమయంలో హెూంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'మహావతార్: నరసింహ' అనే యానిమేషన్ చిత్రం కూడా జూలై 25న విడుదల కానుంది. ఓటీటీలో 'సర్జమీన్', 'మండల మర్డర్స్' సినిమాలు స్ట్రీమింగ్ కానున్నాయి.

పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే టాలీవుడ్ లో సందడి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ట్రేడ్ వర్గాల్లో అంచనాలు, థియేటర్ల దగ్గర ఫ్యాన్స్ చేసే హంగామా మామూలుగా ఉండదు. రెండేళ్ల తర్వాత ఆయన్నుంచి రాబోతున్న సినిమా 'హరి హర వీరమల్లు'. దాదాపు ఐదున్నరేళ్లుగా వార్తల్లో ఉన్న ఈ చిత్రం.. ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అభిమానుల ఎదురు చూపులకు తెర దించుతూ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇదొక ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ మూవీ. తెలుగుతో పాటుగా హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు.

### ఐదేళ్లకు వీరమల్లు విడుదల..

'హరి హర వీరమల్లు' సినిమాకి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏఎం రత్నం భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఇందులో పవన్ కళ్యాణ్ కు జోడీగా నిధి అగర్వాల్ నటించారు. బాబీ డియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి, నాజర్, సత్యరాజ్, రఘుబాబు, వెన్నెల కిషోర్, కబీర్ సింగ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ నిర్వహించారు. ధర్మ పరిరక్షణ కోసం పోరాడే ఓ యోధుడి కథను ఈ సినిమాలో చూపించనున్నారు.



ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. గతంలో పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే ఒక వారం ముందు, రెండు వారాల తర్వాత మరో సినిమాని రిలీజ్ చేయడానికి ఎవరూ సాహసించేవారు కాదు. కానీ ఇప్పుడు 'హరి హర వీరమల్లు' సినిమాతో పాటుగా మరో చిత్రం థియేటర్లలోకి వస్తోంది. హెూంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మించిన 'మహావతార్: నరసింహ' అనే యానిమేషన్ మూవీ రిలీజుకు రెడీ అయింది. ఈ చిత్రం జులై 25న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. 2డీ, 3డీ వెర్షనలో ఈ మూవీ అలరించనుంది.

### నాలుగేళ్ల కష్టం..

మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా 'మహావతార్: నరసింహ' చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రహ్లాదుడి చరిత్ర.. మహా విష్ణువుకు, రాక్షస రాజు హిరణ్యకశిపునికి మధ్య జరిగిన యుద్ధాన్ని ఈ సినిమాలో చూపించనున్నారు. నాలుగేళ్లపాటు కష్టపడి ఈ సినిమాని రూపొందినట్లు మేకర్స్ చెబుతున్నారు. దీనికి అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. 'కాంతార', 'కేజీయఫ్', 'సలార్' వంటి చిత్రాలతో హెూంబలే ఫిల్మ్స్ తెలుగులోనూ మంచి విజయాలను అందుకుంది. ఇటీవల కాలంలో పురాణగాథలకు మంచి ఆదరణ దక్కుతోంది కాబట్టి, ' మహావతార్ నరసింహ ' మూవీ సక్సెస్ సాధిస్తుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ మెటీరియల్ ఆకట్టుకుంది. థియేటర్లలో ఈ వారం రెండు సినిమాలే రిలీజ్ అవుతుండగా.. మూవీ లవర్స్ కోసం ఓటీటీలో మరికొన్ని కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు రెడీ అవుతున్నాయి. 'సలార్' ఫేమ్ పృథ్వీరాజ్ సుకుమారన్, కాజోల్, సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'సర్జమీన్' అనే చిత్రం జులై 25న జియో హాట్‌స్టార్ వేదికగా విడుదల కానుంది. అలానే బాలీవుడ్ బ్యూటీ వాణీ కపూర్ కీలక పాత్రలో నటించిన 'మండల మర్డర్స్' అనే క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ అదే రోజున నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది.

# నేనూ మీ సినిమాని.. 'ఇక బతకలేను చావే శరణ్యం'

నేనూ మీ సినిమాని.. బాధాతప్త హృదయంతో కొనఊపిరితో రాస్తున్న లేఖ ఇది. చిమ్మ చీకటిలో బొమ్మనై అలరించిన నాకు ఇప్పుడు ఆ చీకటంటే భయం కలుగుతుంది. ఆ శబ్దాలు వింటుంటే వణుకొస్తుంది. లైట్లన్నీ ఆర్పేస్తేనే కానీ.. బొమ్మపడేది కాదు. కానీ ఇప్పుడు ఆ లైట్లు ఆర్పేస్తుంటే నాకు గుండె ఆగినంత పని అవుతుంది. అప్పుడు లేని భయం ఇప్పుడే ఎందుకు అంటే.. ఎదురుగా మీరెవరూ కనిపించడం లేదు. మీ మాట వినిపించడం లేదు. మీ కేరింతలు నా దరి చేరకుండా.. నన్ను ఒంటరిని చేశారు. కళామ్మతల్లి ముద్దుబిడ్డగా రాజ్యమేలిన నేను బిక్కు బిక్కుమంటూ అలరించలేని 'బొమ్మ'గా మిగిలిపోతున్నాను.

నన్ను చూసి మీరు పొందే భావోద్వేగాలు.. రాగ ద్వేషాలుగా మారడాన్ని నేను తట్టుకోలేకపోతున్నాను. పాప్ కార్న్ రేట్లు, టికెట్ ధరలంటూ వెలివేయడాన్ని భరించలేకపోతున్నాను. ఎలా బతికాను.. నన్ను ఎలా బతికించారు. నేను పొందుకున్న వైభవం ఏంటీ.. వైభోగం ఏంటీ.. ఇప్పుడిలా జీవచ్ఛవంలా బతకాల్సిన దుస్థితి ఏంటి? తలుచుకుంటేనే గుండె చెరువౌతోంది. కన్నీళ్లతో గుండె బరువెక్కుతోంది. నన్ను చూసి మీరు కొట్టే చప్పట్లు.. వేసే విజిల్సే నాకు ఊపిరి పోసేవి. మిమ్మల్ని ఉద్రూతలూగించేట్టు చేసేవి. ఇప్పుడంతా మౌనం. థియేటర్స్ అన్నీ శూన్యం. గుడికైనా వెళ్లని వాళ్లుంటారేమో.. బడి మెట్లు తొక్కని వాళ్లుంటారేమో.. థియేటర్స్‌లో అడుగుపెట్టని వాడుండని పొంగిపోయాను. విజయోత్సవ సందడులతో విర్రవీగాను. తండోప తండాలుగా వస్తున్న మిమ్మల్ని చూసి పులకరించిపోయాను. కానీ ఇప్పుడు చూసేవాడే కరువయ్యాడు.

మీకు గుర్తుందా?? ఒకప్పుడు నాకు వందరోజుల ఫంక్షన్‌లు చేసేవారు. పాతిక, యాభై, వంద, నూటయాభై, రెండొందలు, ఏడాది ఇలా ఏళ్లకి ఏళ్లు నాకు ఫంక్షన్లు చేసేవారు. విజయోత్సవాలు నిర్వహించేవారు. థియేటర్స్ దగ్గరే విందు భోజనాలు ఏర్పాటు చేసేవారు. తొమ్మిదినెలలు బిడ్డని కడుపునమోసిన ముత్తైదువుని అలంకరించినట్టుగా నాకు అలంకరణ చేసేవారు. దేదీప్యమానంగా సింగారించేవారు. కానీ ఇప్పుడు నా పరిస్థితి చూస్తే నాపై నాకే జాలేస్తుంది.ముత్తైదువు లాంటి నన్ను ముండమోపిని చేసి చీకటి గదికి పరిమితం చేశారు. ఊపిరాడటం లేదు ప్రేక్షకా.. ఊపిరాడటం లేదు.

అసలు నేను లేకుండా పండుగ అయ్యేదా? నేను లేకుండా పెళ్లి జరిగేదా? కాపురానికి వచ్చిన కొత్తఅల్లుడు నా గడప తొక్కకుండా కాపురం మొదలెట్టేవాడా? ఆఖరుకి చావులప్పుడు కూడా నా సినిమా పడాల్సిందే. తెరకట్టి మరీ సినిమా వేసి.. చనిపోయిన బాధని కూడా నాతోనే పంచుకునేవారే.. నన్ను చూస్తూ ఆ బాధను మర్చిపోయేవారే.. అలాంటిది ఇప్పుడు నన్ను బతికున్న శవాన్నిచేశారు.

ఎన్నిరోజులౌతుంది థియేటర్ దగ్గర హౌస్ ఫుల్ బోర్డ్ చూసి.. ఎన్ని రోజులౌతుంది 50, 100 రోజుల పోస్టర్లు చూసి.. ఎన్ని రోజులౌతుంది టికెట్స్ కౌంటర్ల దగ్గర క్యూ లైన్‌లు చూసి.. నాకోసం చొక్కాలు చింపుకున్న సినిమా ప్రేక్షకుడు ఏమయ్యాడు? నాకోసం కటౌట్లు కట్టిన సినిమా అభిమాని ఏమయ్యాడు.. నాకోసం థియేటర్స్‌లో విజిల్స్ కొట్టి పేపర్లు ఎగరేసిన సినిమా పిచ్చోడేమయ్యాడు. వందల వేల మంది ప్రేక్షకుల కరతాల ధ్వనులతో నా బొమ్మ పడుతుంటే ఇది కదా సినిమా పండుగంటే అని పరవశించిపోయిన నాకు ఈ కమ్ముకున్న చీకట్లను చూసి.. మూతపడిన థియేటర్స్ తలుపుల్ని చూస్తుంటే ఊపిరాడటం లేదు ప్రేక్షకా.. ఊపిరాడటం లేదు. థియేటర్‌లోని ఆ గబ్బిలాల అరుపులు అప్పట్లో నాకు సంగీత వాయిద్యాలుగా.. స్తోత్ర సంకీర్తనగా అనిపించేవి. కానీ ఇప్పుడు ఆ అరుపు వినిపిస్తుంటే భయంతో ప్రాణం పోతుంది. ఓటీటీ పేరు చెప్పి నన్ను నాలుగు గదులకే పరిమతం చేసి ఊపిరాడకుండా చేశారు. స్వేచ్ఛావాయువులు అందక చస్తూ బతుకుతున్నా. ఎలా ఉన్నావ్ అని పలకరించేవాడే లేడు. థియేటర్ దగ్గర సైకిల్ స్టాండ్ బాబాయ్ కనిపించడం లేదు.. బజ్జీలమ్మే పెద్దమ్మా పలకరించడం మానేసింది. ప్రొజెక్టర్ రీల్లు తిప్పే నా బంధుమిత్రుడూ నన్నొదిలేసి జీవనోపాధికి మరో మార్గం ఎంచుకున్నాడు.

అంతెందుకు మా అందర్నీ పోషించే థియేటర్ యజమాని.. ఎలా బతికాడు. సినిమా వచ్చిందంటే ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, పోలీసులు, పెద్ద పెద్దోళ్లంతా ఫోన్లు చేయాల్సిందే. టికెట్లు అడగాల్సిందే. కాలు మీద కాలేసుకుని ఎంత దర్జాగా బతికాడు.. ఎంత పెద్దోడొచ్చి టికెట్లు అడిగినా.. లేవ్.. హౌస్ ఫుల్ అనే గంభీరమైన మాట నా యజమాని నోట నుంచి వచ్చి ఎన్నేళ్లైంది. పెద్దమ్మాయి పెళ్లెప్పుడు చేస్తారండీ అని మా ఓనర్‌ని ఎవరైనా అడిగినప్పుడు.. వచ్చే సంక్రాంతి సినిమా పండుగ అయ్యాక అనేవారు. అంటే ఆ సంక్రాంతికి పెద్దమ్మాయి పెళ్లి చేసేటంత డబ్బొచ్చేది. అన్ని టిక్కెట్లు అమ్ముడయ్యేవి. కానీ.. ఇప్పుడు ఫస్ట్ డే.. ఫస్ట్ షోకి కూడా ప్రేక్షకుడు వచ్చే పరిస్థితి లేదు. నీదో వారం నాదో వారం అని పంచుకునే దౌర్భాగ్యం. టికెట్లు లేవ-య్యా అని అరిచిన అతని అరుపులు కాస్తా.. 'ఎవరైనా వస్తే బాగుండయ్యా' అని వణుకుతున్న గొంతు లో మాట్లాడుతుంటే గుండె తరుక్కుపోతుంది. ఎందుకు బతికున్నానా? అనిపిస్తుంది. అందుకే నేను ఇక బతకలేనూ.. కళామ్మతల్లీ నాకు పూర్వ వైభవం కావాలి.. సినిమా పండుగ తేవాలి. కరుణించమ్మా. ప్రేక్షక దేవుడ్ని నా వైపు నడపించమ్మా. లేదంటే నాకు చావే శరణ్యం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,